Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 168 పేజీలు - 08
ఆదివారం, సెప్టెంబర్ 10, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## జీ20 అధ్యక్ష హోదాలో
# భారత్‌కు భారీ విజయం

**- ఢిల్లీ డిక్లేరేషన్‌కు ఆమోదం**

- ఉక్రెయిన్ సంఘర్షణపై జీ20 సదస్సులో ఏకాభిప్రాయం
- ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన చైనా, రష్యాలు
- అధ్యక్ష హోదాలో ఫలించిన భారత్ ప్రయత్నం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జీ20 అధ్యక్ష హోదాలో భారత్‌కు భారీ విజయం దక్కింది. ఉక్రెయిన్ సంఘర్షణ, వాతావరణ మార్పులు వంటి అంశాలతో కూడిన ఢిల్లీ డిక్లరేషన్‌ను రష్యా, చైనా అంగీకరించాయి. గత ఏడాది ఇండోనేషియా వేదికగా జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో ఉక్రెయిన్ సంఘర్షణను చర్చించడానికి ఈ రెండు దేశాలు నిరాకరించాయి. కానీ, ప్రస్తుతం ఏకాభిప్రాయం కోసం భారత్ చేసి ప్రయత్నం ఫలించింది. రష్యా, చైనాలు ఉమ్మడి ప్రతిపాదనకు ఆమోదం తెలిపాయి. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. మన అధికార బృందం, మంత్రుల కృషితో జీ20 శిఖరాగ్ర సదస్సు డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. 'నాకు శుభవార్త అందింది. మా బృందం కృషి కారణంగా న్యూఢిల్లీ జీ20 లీడర్స్ సమ్మిట్ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం ఏర్పడింది.. ఈ నాయకత్వ ప్రకటనను ఆమోదించాలనేది నా ప్రతిపాదన.. ఈ డిక్లరేషన్‌ని ఆమోదించారని

6లో ▶

# ప్రధాని ముందు 'భారత్' నేమ్ ప్లేట్



'ఇండియా'ను తొలగించి దేశం పేరును భారత్ గా మార్చబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి, అది వాస్తవమేనన్న సంకేతం కనిపించింది. జీ20 సదస్సులో ప్రధాని మోదీ ముందు 'భారత్' నేమ్ ప్లేట్ కనిపించింది. జీ20 విందుకు ఆహ్వానిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపించిన లేఖల్లో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉండడం, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నట్టు కేంద్ర సర్కారు చేసిన ప్రకటన పేరు మార్పుపై పెద్ద చర్చకు తెర తీయడం గమనార్హం. ఇండియా కనీస ప్రక్రియను పాటించినప్పుడు ఇండియా పేరును భారత్ గా ఐక్యరాజ్యసమితి రికార్డుల్లో నమోదు చేస్తామని అధికార ప్రతినిధి తాజాగా ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్టు కేంద్ర సర్కారు ఇప్పటికే ప్రకటించింది. ప్రత్యేక సమావేశాల అజెండా గురించి ఇంకా ప్రకటించలేదు. అజెండా ఏంటో చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ సైతం ప్రధాని మోదీకి లేఖ రాశారు. దేశం పేరును మారుస్తున్నామంటూ కేంద్ర సర్కారు ఇంతవరకు అధికారికంగా ఎక్కడా ప్రస్తావించలేదు. కాకపోతే, భారత్ కు మద్దతుగా కేంద్ర మంత్రులు పలువురు మాట్లాడడం దీన్నే సూచిస్తోంది. మరోవైపు 'భారత్' అంశంపై రాజకీయ వివాదానికి తావివ్వకుండా చూడాలని ప్రధాని మోదీ తన సహచర మంత్రులను కోరారు.

---

## కాంగ్రెస్ సీట్లకు
# ఫుల్ డిమాండ్

**- బీఎస్పీతో పొత్తు పొడిచేనా.?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలకు మరో మూడు నెలల సమయం ఉండడంతో తెలంగాణ రాజకీయం వేడెక్కుతోంది. పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగానే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బీఆర్ఎస్‌లో సీట్లు ఆశించి భంగపడిన నేతలను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీఎఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్తి నేతలకు కాంగ్రెస్ తలుపులు తెరిచే ఉంచింది. ఎవరైనా పార్టీలో చేరవచ్చని, వారికి తగిన గుర్తింపు ఇస్తామని చెబుతోంది.

**బీఎస్పీతో చర్చలు**

6లో ▶

## సూర్యుడు పుట్టక ముందే
# చంద్రుడు అరెస్టు

**- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసిన పోలీసులు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేశారు. నంద్యాలలో ఆయన బస చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు ఈ ఉదయం 6 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. సీఆర్పీసీ సెక్షన్ 50(1) కింద ఆయనకు నోటీసు ఇచ్చి అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ చీఫ్ నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కావడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలతో పాటు తెలుగు ప్రజలు నివాసం ఉంటున్న రాష్ట్రాల్లో కూడా హాట్ టాపిక్ అయ్యింది. చంద్రబాబు నాయుడు అరెస్టు కావడానికి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు సమర్థించుకుంటున్నారు. సీఐడీ పోలీసులు చట్టపరంగా వాళ్ల పనివాళ్లు చేసుకుంటున్నారని, ఉప్పు తిన్న తరువాత కచ్చితంగా నీళ్లు తాగాలని, ప్రజల సొమ్మును స్వాహా చేసిన చంద్రబాబును ఇప్పుడు సీఐడీ పోలీసులు అరెస్టు చేశారని వైసీపీకి చెందిన కొందరు మంత్రులు

6లో ▶



## ప్రజలు కష్టాలను తీర్చే ప్రాజెక్టు
# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల

**ప్రారంభోత్సవ సభపై సచివాలయంలో సమీక్ష**
**- లక్షన్నర మందితో ప్రారంభ సభ అని స్పష్టం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలు కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. శనివారం సచివాలయంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వివిధ శాఖల అధిపతులు, పూర్వ జిల్లాల కలెక్టర్లతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన జరగనున్న పాలమూరు %--% రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రి చర్చించారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవ సభ ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబరాలు జరపాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వలసలతో ఒకప్పుడు పడావుపడ్డ పాలమూరు జిల్లాను పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పచ్చగా చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా లక్షల మంది పాలమూరు ప్రజలు వలస పోయే పరిస్థితి ఉండేదని, నేడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయి ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామని తెలిపారు. ఈ నెల 16న ప్రారంభించబోయే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో.. రైతన్నలకు సాగునీటి కష్టాలు

6లో ▶

---

## తెలంగాణ వ్యాప్తంగా ఎనిమిది చోట్ల ఎన్ఐఏ సోదాలు

**- మావోయిస్టులకు అధునాతన ఆయుధాలు, ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరాపై అనుమానాలు**
**- వరంగల్, చర్ల, కొత్తగూడెం, భద్రాచలం తదితర ప్రాంతాల్లో సోదాలు**
**- సోదాల్లో డ్రోన్లు, ఎలక్ట్రిక్ పరికరాల స్వాధీనం**




**హైదరాబాద్ :** తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో 8 చోట్ల ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణలోని వరంగల్ లో 5 చోట్ల, భద్రాద్రి కొత్తగూడెంలోని 2 చోట్ల, భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాల్లో అధికారులు ముమ్మరంగా సోదాలు చేశారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ లోని ఓ ప్రాంతంలో సోదాలు చేయగా కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జూన్ నెలలో చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిని స్థానిక పోలీసులు అరెస్టు చేయగా మావోయిస్టులకు అధునాతన ఆయుధాలు, ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరా లక్ష్యంగా అధికారులు

6లో ▶

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మళ్లీ ఈడీ దూకుడు

**- రాజకీయంగానూ కీలక పరిణామాలు ఉండబోతున్నాయా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యమున్న కేసు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఇప్పటికీ జైల్లో ఉన్నారు. అయితే కొంత కాలంగా ఈ కేసులో దర్యాప్తు సంస్థల దూకుడు తగ్గింది. అప్రూవర్లుగా మారుతామన్న వారందరి విజ్ఞప్తులు ఆమోదిస్తోంది. ముఖ్యంగా సౌత్ లాబీకి చెందిన ఎక్కువ మంది నిందితులు క్షమాభిక్ష పిటిషన్లు దాఖలు చేశారు. దర్యాప్తు సంస్థలు కూడా సానుకూలత తెలిపాయి.

తాజాగా లిక్కర్ కేసులో పేరున్నా ఇప్పటి వరకూ ఒక్క సారి కూడా విచారణకు హాజరు కాని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అప్రూవర్ అయ్యారు. గుంభనంగా సాగిన ఈ వ్యవహారంలో ఈడీ కీలక చర్యలు

6లో ▶

# ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు మార్గం

**- మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా నగరంలో రవాణా వ్యవస్థను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తోంది. ప్రధానంగా మెట్రో రైలు మార్గాన్ని నగరం నలుమూలలకు విస్తరించేలా కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఎయిర్‌పోర్ట్ మెట్రో తో పాటు ఓల్డ్ సిటీలోనూ మెట్రో రైలును పరుగులు పెట్టించేందుకు సిద్ధమయ్యారు. కాగా ఎయిర్‌పోర్ట్ మెట్రోతో పాటు ఓఆర్ఆర్ చుట్టూ 415 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించాలన్న లక్ష్యాన్ని పెట్టుకొని పక్కా ప్రణాళికతో ముందుకెళు తున్నట్టు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం రోజున హైటెక్స్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా మెగా ప్రాపర్టీ షోలో

6లో ▶

## స్కిల్ స్కామ్ మొత్తం
# చంద్రబాబు కనుసన్నల్లోనే

**- లోకేష్‌ను ప్రశ్నించాల్సి ఉంది**

- టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై సీఐడీ ప్రకటన
- చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసన్నారు
- చంద్రబాబు ప్రధాన సూత్రధారి
- మూడు కేసుల్లో లోకేష్ పాత్ర
- ఈ స్కామ్‌లో ముఖ్యమైన పత్రాలు కూడా మాయం చేశారన్నారు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో ప్రధాన నిందితుడు చంద్రబాబు నాయుడ్ని అరెస్ట్ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సీఐడీ ప్రకటించింది. నంద్యాలలో శనివారం ఉదయం ఆరుగంటలకు అరెస్ట్ చేశామన్నారు సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఆయన ప్రధాన నిందితుడని, కుట్రదారుడన్నారు. నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా షెల్ కంపెనీకి నిధులు మళ్లించారని.. ప్రభుత్వానికి రూ.371 కోట్లు నష్టం వచ్చింది అన్నారు. చంద్రబాబుకు అ?న్ని లావాదేవీల గురించి తెలుసని.. నిధుల దారి మళ్లింపునకు సంబంధించి చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందన్నారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిందే అన్నారు. స్కిల్

6లో ▶

## కేసీఆర్, హరీష్ రావు అబద్ధపు హామీలపై ఈ నెల 15న మెదక్ బంద్

- మెడికల్ కళాశాల అంశంలో ఎమ్మెల్యే పచ్చి అబద్దాలు
- అన్ని వర్గాలను సంఘటిత పరుస్తాం
- బీఆర్ఎస్ అసమ్మతి నేతలు కూడా మాతో కలిసి రావాలి
- పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు బూటకపు హామీలపై ఈనెల 15న మెదక్ పట్టణ బంద్ నిర్వహించనున్నట్లు పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. శనివారం నాడు ఆయన మెదక్ లో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15న రాష్ట్రంలోని తొమ్మిది కొత్త జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందని, పాత మెదక్ జిల్లా విషయంలో పచ్చి అబద్ధపు హామీలపై కేసీఆర్, హరీష్ రావు, పద్మాదేవేందర్ రెడ్డిలను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సా మంత్రి హరీష్ రావు పచ్చి అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. 2023 నుండి మెడికల్ కళాశాలను మెదక్ లో ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ప్రకటించారని, ఆ విషయం నమ్మి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఇక్కడ పాలాభిషకం చేశారని గుర్తు చేశారు. మంత్రి హరీష్ రావు పచ్చి అబద్ధాల చెబుతూ మెదక్ ప్రజలను నిలువునా ముంచారాని, అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను మెదక్ నుండి సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. ఈ విషయంలో అన్నీ వర్గాలను సంఘటిత పరుస్తామని ప్రకటించారు. ఈ ఆందోళనలకు అన్నీ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అధికార బీఆర్ఎస్ పార్టీకి లోని అసమతి నేతలు కూడా మెదక్ అభివృద్ధి కోసం తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. మెదక్ ప్రజల ఆత్మగౌరవం కోసం సంఘటితం కావాలని కోరారు. సిద్దిపేట నేతల చేతిలో మెదక్ బందీ అయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట మండల పరిధిలోని కొడపాక గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న బేగరి ఊశయ్య శనివారం ఉదయం ఇంటి వద్ద కిందపడి మృతి చెందాడు. ఈ విషయమై స్థానిక నాయకులు మెదక్ ఎమ్మెల్యే శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి కి సమాచారం అందచేశారు. ఎమ్మెల్యే స్పందించి తక్షణ సాయం కింద పదివేల రూపాయలు గ్రామ సర్పంచి సంగప్ప ద్వారా మృతుని భార్య సుజాత కు అందచేశారు. గ్రామపంచాయతీ తరఫున పదివేల రూపాయలు అందించడం జరిగింది మొత్తం మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు అందచేశారు. ఇదే గ్రామానికి చెందిన గుండారం రవి జీవనఉపాధి కోసం గుమ్మడిదలకు వెళ్లారు. అక్కడ వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా శుక్రవారం అక్కడ వ్యవసాయ పనులకు వెళ్లి పొలం గట్టుపై నుంచి జారిపడి మృతి చెందినట్టు గ్రామస్థులు తెలిపారు. వీరి కుటుంబానికి కూడా తక్షణ సహాయం కింద రూ. 10 వేలు గ్రామ సర్పంచి ద్వారా శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందచేశారు.

## కొల్చారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన..!!

జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించిన మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి దృష్టిలో ఉంచుకొని కొల్చారం మండల వ్యాప్తంగా యువకులకు శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం చేసుకోవాలని కొల్చారం ఎస్సై కి మహమ్మద్ గౌస్ కి పలు సూచనలు చేశారు ఎలాంటి అవాంచ ఘటనలు జరగకుండా ప్రతి గ్రామంలో ప్రతిష్ట భద్రతతో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు మరియు రోడ్డు ప్రమాదాల దృష్టిలో ఉంచుకొని వాహనదారులు నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## శిల్పారామంలో అకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులు కుమారి సమీక్ష, కుమారి పూజా లు కలిసి పుష్పాంజలి,అర్ధనారీశ్వర కృతి,జనని నినువిన కృతి , తిల్లానా అంశాలను ప్రదర్శించారు.సత్య కీర్తి నృత్యధామం గురువు దొడ్డ బాలాజీ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహనం, బ్రహ్మాంజలి, తరంగం,భామకలాపం, లింగాష్టకం, దశావతారం,భోశంభో రామాయణం, త్యాగరాయ కృతి,శివాష్టకం, అన్నమయ క్రతువులు, బృందావన తిల్లానా,కొలువై ఉన్నదే మొదలైన అంశాలను కళాకారులు కీర్తన, సంజన, సత్య, హంసిని , అర్థిక సాయి, తన్వికా, సమికా, అంజన. ఆధ్య, హేమాన్షి, తనీషా లు ప్రదర్శించిన కళారూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని, వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.

## చదువుతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించాలి

: ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాలను కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఏర్పాటు చేశారు. కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ సీఐ గోవిందరెడ్డి, భారాస రాష్ట్ర నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా కళాశాలలో ఏర్పాటుచేసిన చండీ హోమంలో కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ దంపతులు పాల్గొని శాస్త్రవేత్తంగా పూజలను నిర్వహించారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ సిఐ గోవిందరెడ్డి తో కళాశాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వృత్తి నైపుణ్య తను పెంపొందించాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అతిథులను శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మరమత్తు పనులను సకాలంలో పూర్తి చేయాలి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు వద్ద చేపట్టిన చెరువు కట్ట మరమత్తులను,చెరువు గండి పూడ్చే పనులు,అలుగు స్థితిగతులను శనివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా పటేల్ చెరువు కట్టకు గండి పడడంతో దాన్ని పూడ్చి,కట్ట యథాస్థితికి తీసుకురావడం జరిగినదన్నారు.కట్ట మరమ్మత్తుల పనులు వేగవంతం చేయాలని, కట్టను పతిష్టపర్చాలని,మళ్ళీ పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువు కట్టను మరింత పటిష్టపరిచేలా అన్ని రకాల చర్యలు తీసుకోని,పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,వర్షాకాలం నేపథ్యంలో అధికారులందరు అప్రమాత్రంగా ఉండలని ఆదేశించారు.నాలలకు రక్షణ చర్యలలో భాగంగా ఫెన్సింగ్ వేయాలని,రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, నాల ముంపు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు సూచించారు.అదేవిదంగా వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, పెండింగ్ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నళిని,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, హరి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## దళిత సమాజం బిజెపిని గెలిపించాలి: దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా దళిత సమాజం అంతా బిజెపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు పేర్కొన్నారు. ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థించే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర బిజెపి పార్టీ సూచించిన నేపథ్యంలో శనివారం రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే టికెట్ కోసం దాసి నాగరాజు పార్టీ ప్రతినిధులకు దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ దశాబ్దాలుగా నాయకుల మోసపూరిత వాగ్దానాలతో దళిత సమాజం అడుగడుగునా మోసపోతుందని, అసలైన దళిత సాధికారత తెలంగాణలో బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, కావున దళితులందరూ బిజెపి అభ్యర్థులను బలపరిచి గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రవాహంలా రావాలన్నా, సంక్షేమం - అభివృద్ధి జోడు గుర్రాల్లా పరిగెత్తాలన్నా, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఒకటే మార్గం అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పూర్తిగా కెసిఆర్ కుటుంబం పాలైందని, వారి కుటుంబం, బి. ఆర్. స్ నాయకుల అభివృద్ధి తెలంగాణ అభివృద్ధిగా కెసిఆర్ చూపిస్తున్నారని విమర్శించారు. గడీల పాలనలో బందీ అయిన తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలు తొలగించవలసిన నైతిక బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం రాష్టానికి ఎంత అవసరమో ప్రజలకు తెలియజేసి కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా దళితులకు చేసిన మోసాన్ని నియోజకవర్గంలోని గడప గడపకు వెళ్లి వివరిస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం రిజర్వ్ డ్ స్థానంలో టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ తనకు టికెట్ ఇవ్వకపోయినా 19 ఎస్సీ రిజెర్వుడు స్థానాల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, కార్యకర్తగా తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటమే తన ఏకైక లక్ష్యం అని దాసి నాగరాజు పునరుద్ఘాటించారు.

## టిప్పర్ డి ఒకరు మృతి ఇకొకరు గాయాలు





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన డాక్టర్ ఆర్ఎంపి కమ్మరి కిషన్ 50 సం. భార్య కళ 48సం .సొంత పనుల నిమిత్తం నిజామాబాద్ వెళ్లి వస్తుండగా ఈనాడు కార్యాలయం దాటిన తర్వాత బంకులో పెట్రోల్ పోసుకొని వస్తుండగా టిప్పర్ ఢీకొని గాయాలపాలై భర్తను ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించి భార్య కళ అక్కడికక్కడే మరణించింది వీరి కి ముగ్గురు కుమార్తె లు ఉన్నారు.రమ్యశ్రీ,దివ్య,మయూరి ఉన్నారు.

## స్కామ్ లు చేస్తే అరెస్ట్ చెయ్యరా

-అవినీతిపరున్ని అరెస్ట్ చేస్తే హైరానా ఎందుకు తమ్ముళ్లు
-చంద్రబాబును అరెస్ట్ చేయకుండా ముద్దు పెట్టుకుంటారా
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) అవినీతి చేస్తే అరెస్ట్ చేయకుండా ముద్దు పెట్టుకుంటారా.అంటూ టీడీపీ అధినేత చంద్రబాబుపై ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘాటు విమర్శలు చేశారు. అవినీతిపరున్ని అరెస్ట్ చేస్తే హైరానా ఎందుకు తమ్ముళ్లు అని సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఏపీలో ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో వైసిపి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్పందించారు.రాజకీయ అనుభవం ఉంటే మాత్రం స్కాములు చేస్తే అరెస్టు చేయరా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టు తప్పని కొన్ని మీడియా సంస్థలు వాదిస్తున్నాయి అని మండిపడిన ఆయన స్కిల్ డెవలప్మెంట్ పేరుతో కోట్ల రూపాయలు నొక్కేసిన అవినీతిపరుడు చంద్రబాబు అంటూ విరుచుకుపడ్డారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇన్ని రోజులు గడుస్తున్నా చంద్రబాబు నాయుడు ఐటీ నోటీసులపై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. పాలు అమ్మితే పది వేల కోట్ల ఆదాయం వస్తుందా అంటూ నిలదీశారు. పాలు, పిడకలు అమ్మి దేశంలో ఎవరూ ఇంత ఆదాయం సంపాధించలేరని చెప్పారు. దోచుకున్న డబ్బును వైట్ చేసేందుకే. చంద్రబాబు పాల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఏ నాయకుడు ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేసినా ప్రజలు దాని గురించి మాట్లాడుకోవాలి కానీ..చంద్రబాబే వెళ్లి సెల్ఫీలు తీసుకుంటూ మరీ ఆయన చేసిన అభివృద్ధి గురించి చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.దేశంలోనే అతి పెద్ద అవినీతిపరుడు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే సంజీవయ్య అన్నారు. చంద్రబాబు అవినీతిపై 2002లోనే బాబు అవినీతిని తెహల్కా బయటపెట్టిందని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబును మించిన దోపిడీదారుడు మరొకరు లేరని ధ్వజమెత్తారు.కేవలం రూ.600 కోట్ల పనుల్లోనే చంద్రబాబు రూ.118.98 కోట్లను కమీషన్లుగా వసూలు చేసినట్లు ఐటీ శాఖ తేలిస్తే. ఐదేళ్లలో ఫైబర్‌గ్రిడ్ స్కాం, స్కిల్ డెవలప్ మెంట్ స్కాం, ఈ.ఎస్.ఐ స్కాం, అసైన్డ్ భూకుంభకోణం, రాజధాని భూబాగోతం తదితర కుంభకోణాల్లో రూ.వేలుది కోట్లను చంద్రబాబు నిసిగ్గుగా కొల్లగొట్టి ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని మండిపడ్డారు.చంద్రబాబును అరెస్టు చేస్తే దేశం ఏమైపోతుందో అన్న రేంజ్ లో పచ్చ మీడియా పిచ్చి రాతలు రాస్తూ, దురుద్దేశమైన కథనాలు వండివారుస్తూ చంద్రబాబు దగ్గర మార్కులు కొట్టేందుకు నానా హైరానా పడుతోందన్నారు ప్రాథమిక ఆధారాలు లేకుండా అర్ధరాత్రి చంద్రబాబును అరెస్ట్ చేసి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ పాపం తీవ్ర బెంగ పెట్టుకున్నారని, ప్రజల కష్టాలపై స్పందించని పవన్ కళ్యాణ్ తన యజమానికి చిన్న కష్టం వచ్చే లోపల చిందులేస్తున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో తెదేపా తుడిచిపెట్టుకుపోతుందని తెలుగుదేశం పార్టీ కనుమరుగు అవడం ఖాయమని వైకాపా గెలవడం తధ్యమని ఈ రెండవసారి జగనన్నే సీఎం అవుతాడని జోష్యం పలికారు.

## మదినగూడ లో మల్లికా రెడ్డి స్వీట్స్ షాప్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లికా రెడ్డి స్వగృహ ఫుడ్స్ ను శనివారం ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.కస్టమర్ల అభిరుచి తగ్గట్టు,నాణ్యత ప్రమాణాలు పాటించి వారి అభిమానాన్ని చూరగొనాలని ఈ సందర్భంగా గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,హాఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, లక్ష్మారెడ్డి, బాబు మోహన్ మల్లేష్ , జనార్దన్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఏకాభిప్రాయం దిశగా జీ 20 అడుగులు

రెండు రోజుల జీ?20 శిఖరాగ్ర సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ చరిత్రాత్మక సమావేశాలకు వివిధ దేశాధినేతలతోపాటు తరలివచ్చే వారి మంత్రులు, ఉన్నతాధికార గణం, వేలాదిమంది సిబ్బందితో దేశ రాజధాని నగరం సందడిగా మారింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 85 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాలు జీ?20లో సభ్యదేశాలుగా ఉన్నాయి. భారత్‌కు అధ్యక్ష హోదా వంతులవారీగా వచ్చిందే కావొచ్చుగానీ, వచ్చిన సమయం అత్యంత కీలకమైనది.'ఒకే భూమి ? ఒకే కుటుంబం ? ఒకే భవిష్యత్తు' మకుటంతో నిర్వహిస్తున్న ఈ శిఖరాగ్ర సదస్సు విజయవంతమైతే ఆ కీర్తిప్రతిష్ఠలు మనకే దక్కుతాయి. అయితే దేశాలు చీలికలు పేలికలుగా విడిపోయిన వర్తమాన యుగంలో అదెంతవరకూ సాధ్యమో చెప్పలేం. మారిన అంతర్జాతీయ పరిస్థితులు ఐక్యరాజ్యసమితి మొదలుకొని డబ్ల్యూహెచ్‌ఓ, డబ్ల్యూటీవో వరకూ అనేకానేక వేదికలపై ప్రతిబింబిస్తున్నప్పుడు జీ?20 వాటికి భిన్నంగా ఉండాలనుకోవటం అత్యాశే కావొచ్చు. కానీ సామరస్యత కోసం ప్రయత్నించటం కొనసాగాలి.రష్యా, చైనా ఒక పక్క? అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి సంపన్న దేశాలు మరో పక్క మోహరించివున్న ప్రస్తుత వాతావరణంలో పేద దేశాల స్వరాన్ని గట్టిగా వినిపించాల్సిన చారిత్రక అవసరం ఎంతో ఉంది. ధనిక, బీద దేశాలకు సభ్యత్వం ఉండి, వాటిమధ్య సంభాషణలు సాగే అతి తక్కువ అంతర్జాతీయ వేదికల్లో జీ?20 ఒకటి. అగ్ర దేశాల పంచాయతీకే ఈ సంస్థ పరిమితమైతే పేద దేశాల సమస్యలకు చోటుండదు. పేద దేశాల సమస్యలు సాధారణమైనవి కాదు. ఇన్నేళ్లూ అభివృద్ధి పేరుతో, లాభార్జనే ధ్యేయంగా ధనిక దేశాలు విచ్చలవిడిగా వినియోగించిన శిలాజ ఇంధనాల కారణంగా వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగి భూగోళం వేడెక్కింది.కరోనా మహమ్మారి పర్యవసానంగా ప్రపంచం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. అంతో ఇంతో కోలుకుంటుండగా ఉక్రెయిన్‌లో రష్యా మొదలెట్టిన దురాక్రమణ యుద్ధం మరింత కుంగదీసింది. పైకి రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య పోరుగా కనబడుతున్నా అక్కడ వాస్తవంగా తలపడుతున్నది అమెరికా, రష్యాలే. ఇటు అమెరికా?చైనాల మధ్య తీవ్ర వైరుధ్యాలు న్నాయి. చైనాకూ మనకూ మధ్య ఉన్న సమస్యలు సరేసరి. సరిహద్దుల్లో ఏదో సాకుతో గిల్లికజ్జాలకు దిగటం, కొత్త మ్యాప్‌లు ముద్రిస్తూ కవ్వించాలని చూడటం చైనాకు రివాజైంది.ఈ సమస్యలేవీ జీ?20లో ప్రస్తావనకు రాకున్నా, ఎజెండాలో ఈ అంశాలే లేకున్నా, వాటి నీలినీడలు శిఖరాగ్ర సదస్సుపై పడకతప్పదు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ సమావేశాలకు హాజరు కాబోరని ఆ దేశం ప్రకటించింది. ఉక్రెయిన్ విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు జారీ చేసిన అరెస్టు వారెంట్ నేపథ్యమే ఇందుకు కారణం. ఇక అమెరికాతోపాటు మనపైనున్న కంటగింపు పర్యవసానంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ముఖం చాటేశారు. ఆయన బదులు పెద్దగా అధికారాలు లేని ప్రధాని లీ కియాంగ్‌ను ఆ దేశం పంపుతోంది. ప్రపంచ ఆర్థిక, ద్రవ్య సంబంధ అంశాలతోపాటు మారిన కాలానికి అనుగుణమైన నియంత్రణ వ్యవస్థలను అమల్లోకి తీసుకురావటం, వాతావరణ సమస్యలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలు, కార్పొరేట్ దిగ్గజ సంస్థలపై విధించే పన్నులు, బహువిధ అభివృద్ధి బ్యాంకులను వర్తమాన అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దటం వంటి అంశాలు జీ?20లో ప్రధానంగా చర్చకు రాబోతున్నాయి. వీటన్నిటిపైనా ఎంతవరకూ ఏకాభిప్రాయం కుదురుతుందో, శిఖరాగ్ర సమావేశాల అనంతరం సంయుక్త ప్రకటన వెలువడేందుకు ఏమాత్రం అవకాశం ఉంటుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు.దక్షిణార్ధ గోళంలో ఉన్న పేద దేశాలకే అధిక నష్టం సంభవిస్తోంది. వచ్చే నవంబర్ నెలాఖరులో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన దుబాయ్‌లో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సీఓపీ) సదస్సు జరగబోతోంది. పర్యావరణ సమస్యలన్నీ అక్కడే చర్చించవచ్చునని ధనిక దేశాలు తప్పించుకునే ప్రయత్నం చేయొచ్చు. దీన్ని సాగనీయకూడదు. 2021లో రోమ్‌లో జీ?20 శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు 'అర్థవంతమైన చర్యల ద్వారా భూగోళానికి ముప్పు కలగకుండా చూస్తామనీ, విదేశాల్లోని బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి కర్మాగారాలకు ఆర్థిక సాయం అందకుండా చూస్తామ'నీ ధనిక దేశాలు హామీ ఇచ్చాయి.

ఈ వాగ్దానంలో ధనిక దేశాల్లోని కర్మాగారాల ఊసు లేదు. ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి రికార్డు స్థాయికి చేరింది. వర్తమాన సంవత్సరంలో ఈ రంగంలో పెట్టు బడులు ఎన్నడూ లేనంతగా 15,000 కోట్ల డాలర్లకు చేరుకున్నాయని అంచనా. అంటే రోమ్‌లో చేసిన బాసలకు విలువే లేదన్న మాట. దీనిపై ప్రస్తుత సదస్సులో నిలదీయాలి. జీ?20 సభ్యత్వంలోనూ ఎన్నో తిరకాసులున్నాయి. నూతన ఆర్థిక శక్తిగా ఎదగటం మాట అటుంచి, కనీసం 20 ఉన్నత స్థాయి ఆర్థిక వ్యవస్థల్లో కూడా ఒకటిగా లేని అర్జెంటీనాకు సంస్థలో సభ్యత్వం ఉంది. పోర్చుగల్ ఈజిప్టు వంటి దేశాలకు చోటులేదు. ఒక సంస్థగా చెప్పుకోదగిన విజయాలు ఎందుకు సాధించలేదో, అందుకు అడ్డుపడుతున్నవేమిటో జీ?20 ఆత్మవిమర్శ చేసుకోవాలి.

భవిష్యత్తరాలకు సురక్షితమైన భూగోళాన్ని అప్పగించాలంటే సంపన్న దేశాలుగా తాము చేయాల్సిందేమిటో అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలు ఆలోచించాలి. అంతర్జాతీయ సంబంధాలు ఛిద్రమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు తలకిందులయ్యే ప్రమాదం ఉంటుందని గుర్తెరిగి ధనిక దేశాలు బాధ్యతగా మెలగాలి.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు




పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి







కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900,



పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..** శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371

# కనీసం 2 ఎంబీపీఎస్ వేగం ఉండాలి

న్యూఢిల్లీ: 'దేశంలో బ్రాడ్‌బ్యాండ్ నిర్వచనాన్ని మార్చాలి. ఇంటర్నెట్ కనీస వేగం ఇప్పుడున్న 512 కేబీపీఎస్ నుంచి 2 ఎంబీపీఎస్‌కు చేర్చాలి' అని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం తన లేఖలో టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్‌ని కోరింది. నిర్వచనం మార్పు, వేగం పెంపు ప్రతిపాదనలు ఎన్నాళ్ల నుంచో పెండింగులో ఉన్నాయని ఫోరం తెలిపింది. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ వేగం పెంపునకు ప్రణాళిక అన్న అంశంపై ట్రాయ్ సంప్రదింపుల పత్రంపై ఫోరం తన స్పందనను తెలియజేసింది.'కమ్యూనికేషన్ సాంకేతిక పరిజ్ఞానం కొన్నేళ్లుగా తీవ్రంగా మారి పోయింది. దేశంలో డేటా సేవలకు పూర్తిగా నూతన మార్కెట్లు పుట్టుకొచ్చాయి.



ఇంటర్నెట్ ఆధారిత ఆధునిక అప్లికేషన్స్, వాటి వినియోగానికి ప్రస్తుత నిర్వచనం ప్ర కారం నిర్దేశించిన దాని కంటే అధిక స్పీడ్ ఉండాలి. బ్రాడ్‌బ్యాండ్ ప్రస్తుత నిర్వచనం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి తగ్గట్టుగా లేదు. హైస్పీడ్ కోరుకునే కస్టమర్ల అవసరాలను తీర్చదు' అని లేఖలో బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం స్పష్టం చేసింది. దేశంలో 4జీ అమలైనప్పటికీ.. ప్రస్తుతం ఉన్న 512 కేబీపీఎస్ వేగం చాలా తక్కువ.

2 ఎంబీపీఎస్‌కు చేర్చాలన్న ప్రతిపాదన చాలా కాలంగా పెండింగులో ఉందని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం ప్రెసిడెంట్ టి.వి.రామచంద్రన్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాలే కాదు, నేషనల్ పాలసీ ప్రకారం కూడా ఈ వేగం తక్కువ అని ఆయన అన్నారు. '4జీ అమలైనప్పటికీ ప్రపంచంలోని మెరుగైన పద్ధతులతో పోలిస్తే సగం కంటే తక్కువగా వేగం ఉంది. టెక్నాలజీ ఏది వాడినా 2 ఎంబీపీఎస్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ స్పీడ్ అందించేలా నెట్‌వర్క్ ఉంటేనే బ్రాడ్‌బ్యాండ్‌గా పరిగణించాలి. కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా బేసిక్, ఫాస్ట్, అల్ట్రా ఫాస్ట్ విభాగాలుగా బ్రాడ్‌బ్యాండ్ అందించాలి. సేవల అభివృద్ధి, వినియోగదార్ల అంచనాలకు అనుగుణంగా తరచూ పరిశీలన జరగాలి. 2 ఎంబీపీఎస్ కంటే వేగం అనే ప్రామాణికం ప్రధాన అవసరం ఇప్పుడు. అధిక నాణ్యత కలిగిన సేవలకై అదనపు మార్గదర్శకాలను ట్రాయ్ చేర్చాలి. 15 ఎంబీపీఎస్ వేగాన్ని ఫాస్ట్ బ్రాడ్‌బ్యాండ్‌గా, 30 ఎంబీపీఎస్‌ను అల్ట్రా ఫాస్ట్‌గా నిర్వచించాలి' అని ఫోరం అభిప్రాయపడింది. గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్, యాపిల్, ఇంటెల్, క్వాల్‌కామ్, జియో, స్టార్, సిస్కో వంటి సంస్థలు ఫోరం సభ్యులుగా ఉన్నాయి.

# మానవ అక్రమ రవాణా నిర్మూలన, షి టీం సేవల గురించి అవగాహన

జగిత్యాల (ప్రశ్న న్యూస్ ) షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,విద్యార్థులు కళాశాలలో అందరు కలిసిమెలిసి ఉండాలని సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురి కావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు అని లాంటి విషయాలు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలని అన్నారు. కళాశాలలో సీనియర్ లు, జూనియర్ లు అంటూ విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని



తెలిపారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారుఈ యొక్క కార్యక్రమం లో షీ టీమ్




ఎస్.ఐ వెంకటేశ్వర్లు , ఏ ఎస్ ఐ వాలీ బెగ్, మహిళా కానిస్టేబుల్ లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్ట్ చట్ట విరుద్ధం

**-చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలి**

**-జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు**

ఓజిలి (ప్రశ్న న్యూస్ ) అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన నాయకుడు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడని, ఆయనను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆయన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు వ్యాఖ్యానించారు. 45 ఏళ్లుగా తెలుగువారి అభ్యున్నతికి, తెలుగు రాష్ట్రాల ప్రగతికి అనునిత్యం కృషి చేస్తున్న చంద్రబాబుని ఒక్క రోజైనా జైల్లో పెట్టి మానసిక ఆనందం పొందాలనే దురుద్దేశంతో తప్పుడు అభియోగాలను మోపి అరెస్టు చేశారని ఆయన ఆవేదనం వ్యక్తం చేశారు. సీబీఐ, ఈడీ కేసుల్లో ఏ1 నిందితునిగా ఉన్న సీఎం జగన్ అందరిపై బురద చల్లాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుని విడుదల చేసేంతవరకు ప్రాణ త్యాగానికైనా వెనుకాడ బొమ్మని నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. 45సంవత్సరాలరాజకీయ చరిత్ర గల వ్యక్తి,14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి,ఎలాంటి మచ్చ లేని నారా చంద్రబాబు నాయుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ చేయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుపై ఓజిలి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భగ్గుమంది. ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం వైసీపీ సర్కార్ నిరంకుశ పాలనకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా ఆయన ఆధ్వర్యంలో ఓజిలి బస్టాండ్ కూడలి సమీపంలో ధర్నా నిర్వహించారు. అనంతరం -వల్లూరు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు అని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయ్యడం చాలా దారుణమన్నారు. తెలుగు ప్రజల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానంగా అభివర్ణించారు.తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు.రాజకీయ కక్షలో భాగంగానే మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలనేది జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి బస్టాండ్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు.

**-ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ**

టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఓజిలి బస్టాండ్ ఆవరణలో రోడ్డును బైఠాయించి ధర్నా నిర్వహించి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అర్ధరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడి చేసి, జనాన్ని భయభ్రాంతులకు గురిచేసి, తెల్లవారుజామున అరెస్టు చేయటం బాధాకరమన్నారు.

**-ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్**



**మాట్లాడుతూ**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్డెవలప్మెంట్ సెంటర్లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చందబ్రాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి నిరసనకు దిగారు. రాష్ట్రవ్యాపితంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, ఆయన కుమారుడు లోకేష్ను అనుమతించకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని సిఎం జగన్ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులపై దాడులు చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిందని ఆయన ఆరోపించారు. చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైకాపా నాయకులు, సీఎం జగన్ తట్టుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటనలతో జగన్ కు కంటిమీద కునుకు కరువైందన్నారు. చంద్రబాబు వంటి సీనియర్ నాయకుడిని అర్ధరాత్రి వచ్చి అరెస్టు చేయడంపై పోలీసులు అత్యుత్సాహం చూపడం విడ్డూరంగా ఉందన్నారు.

**-కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు మాట్లాడుతూ**

రాష్ట్రంలో ఇదొక బ్లాక్ డే.ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేసిన తీరు అప్రజాస్వామికం అని కక్ష పూరితంగానే చంద్రబాబు ను అరెస్ట్ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పోయే కాలం దాపురించిందని. అందుకే చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు.

రాష్ట్రంలో ఇప్పుడున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎప్పుడో 2021లో ఉన్న కేసును తీసుకొచ్చి ఇప్పుడు చంద్రబాబును అరెస్ట్ చేయడం చాలా అన్యాయమని చెప్పారు. విభజన తర్వాత ఏర్పడిన ఏపీని ఐదేళ్ల పాలనలో చంద్రబాబు అన్ని విధాలుగా మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. చంద్రబాబు హయాంలో తొలి స్థానంలో ఉన్న ఏపీని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అడుక్కునే స్థాయికి దిగజార్చిందని విమర్శించారు.రాష్ట్రాన్ని వదిలేసి ముఖ్యమంత్రి జగన్ విదేశాలు తిరుగుతున్నారని కంకణాల సత్య వర ప్రసాద్ నాయుడు విమర్శించారు. ఇలాంటి సీఎం ఉండటం మన దౌర్భాగ్యమని అన్నారు. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని, ఏపీని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లి మళ్లీ తొలి స్థానంలో నిలుపుదామని చెప్పారు. చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరినీ కోరుతున్నానని అన్నారు. తన ప్రసంగం సందర్భంగా భావోద్వేగానికి గురైన కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు కంటతడి పెట్టుకున్నారు. చంద్రబాబుతోపాటు వివిధ ప్రాంతాల్లో అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలని ఓజిలి తెలుగుదేశం పార్టీ దేశం పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

**-తిరుపతి మైనార్టీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ షేక్**



**ఖలీల్ మాట్లాడుతూ**

ఈరోజు రాష్ట్ర ప్రజలకు చీకటి రోజు అని అన్నారు. రాజకీయ కుట్రతో అరెస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు ఆయన అన్నారు.చంద్రబాబు అరెస్ట్తో వైస్సార్సీపీ కి కాలం చెల్లిందని వ్యాఖ్యలు చేశారు. అరెస్ట్ చేసింది చంద్రబాబును కాదు, ప్రజాస్వామ్యాన్ని, ఒక విజన్ను అని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్లో అవినీతి జరిగిందన్నది వైసీపీ అబద్ధపు ప్రచారం మాత్రమే అని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి సైకో లాగా తయారయ్యాడనీ మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని.ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని ఖలీల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**-బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ**

ప్రాథమిక ఆధారాలు లేకుండా అర్ధరాత్రి చంద్రబాబును అరెస్ట్ చేశారని.జగన్ మోహన్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యతోనే ఈ అరెస్ట్ జరిగిందని బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య ఆరోపించారు. రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి పట్ల పోలీసుల తీరు దారుణంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను వైసీపీ ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని ఎద్దేవా చేశారు. కనీసం తమ నాయకుడికి మద్దతు తెలిపేందుకు టీడీపీ నేతలకు కూడా బయటకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. అసలు రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంది వైసీపీ వల్లేనని అన్నారు.

**-జిల్లా యువత ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు మాట్లాడుతూ**

రాష్ట్రంలో అంబెడ్కర్ రాజ్యాంగం కాకుండా వైసిపి రౌడీ రాజ్యాంగం నడుస్తుందని తిరుపతి తెదేపా జిల్లా యువత ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎఫ్ఐఆర్లో కనీసం పేరు లేకుండా, ఎందుకు ఏ కేస్ లో అరెస్ట్ చేస్తున్నారో కూడా చెప్పకుండా పోలీసులు చంద్రబాబుని అరెస్ట్ చేయడం చాలా దారుణం మన్నారు. ప్రభుత్వం ఎన్ని దొంగ అరెస్ట్లు చేసినా రాష్ట్ర ప్రజలు తేదీ ప నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరం కలిసి పోరాడి తీరుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తిరుపతి మైనార్టీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖలీల్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు, అల్లా బక్షు, జై చంద్రారెడ్డి, కమలాకర్,జయ చంద్రారెడ్డి ,సులూరుపేట నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి యువ నాయకులు కోటి, ఓజిలి వెంకటయ్య, వాకాడు షేక్. ఖాదరవల్లి , వేణు, సుబ్రహ్మణ్యం రాజు, డి. వెంకయ్య, రఫీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం పై ప్రజా తిరుగుబాటు మొదలైంది

**- మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి**

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వం పై ప్రజా తిరుగుబాటు మొదలైందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. నంద్యాలలో నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడంతో శనివారం నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి,సిఐ సోమయ్య స్థానిక పోలీసులతో కలిసి విజయ్ భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను గృహనిర్బంధం చేశారు. దీనితో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుగుబాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడైన నారా చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి రెండు గంటలకు అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడును ఏదో ఒక విధంగా జైల్లో పెట్టాలని ఉద్దేశపూర్వకంగా ఆయనను అరెస్ట్ చేయించిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి కూడా వీలు లేకుండా పోలీసులు గృహనిర్బంధం చేయడం బ్రిటిష్ పాలనను గుర్తు చేస్తుందన్నారు. గతంలో స్వతంత్ర



సమరయోధులు స్వాతంత్రం కోసం పోరాటం చేస్తే, నేడు ప్రజలు రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీకి ప్రభుత్వంకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రజాదరణ చూసిన వైసిపి ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా,అరాచకాలు సృష్టించినా అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. అక్రమ అరెస్ట్ లకు, గృహ నిర్బంధాలకు భయపడేది లేదన్నారు.పుంగనూరు,అంగళ్ల ప్రాంతాల్లో జరిగిన చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో అరాచకాలు సృష్టించిన వైసీపీ ప్రభుత్వం తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు పైనే అక్రమ కేసులు బనాయించారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారన్నారు. ఆయన వెంట నాయుడుపేట మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు సుధీర్ కుమార్ రెడ్డి, ఉగ్గుమూడి భాస్కర్ రెడ్డి,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,శ్రీపతి బాబు, అవధానం సుధీర్ ,గుంటూరు లక్ష్మయ్య,జి.వి.ఆర్ నాయుడు, షేక్ కరీముల్లా, మైలారి రాజశేఖర్,గాలి రమేష్ నాయుడు, ఆదవరం నాగురయ్య, పెరికలంపాటి కంద్రిక మురళి రెడ్డి, చెంచయ్య, మొండెం బాబు, చెందేటి సుజాతమ్మ, సుగుణమ్మ, విన్నమాల మధు రెడ్డి,ఎన్ కె ఆర్ తదితరులు ఉన్నారు.

# సియన్టీ లో గృహ లక్ష్మి పథకానికి మహిళామణులు దరఖాస్తు



కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకానికి ఓ ప్రత్యేకత ఉందంటున్నారు బిఆరెఎస్ సినియర్ నేతలు.సిఎం కేసిఆర్ పరిచయం చేసిన సంక్షేమ పథకాలు దేశంలో పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడమే కాకుండా, రాష్ట్రంలో సంక్షేమ పథకాలఫలితాలు అద్భుతంగా ఉంటున్నాయని,తద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చే విధంగా ఉంటున్నాయన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కారు ప్రతి నియోజకవర్గానికి సుమారు పదిహేను వందల మందిని గృహలక్ష్మిపథకం కింద అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రజల్ని చైతన్యవంతులను చేస్తున్న బిఆరెఎస్ నాయకులుటార్గెట్ రీచ్ అయ్యేలా ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత కూడా తాను పర్యటిస్తున్న ప్రాంతంలోప్రజలకు గృహలక్ష్మి పథకం గురించి వివరిస్తూ మహిళా లోకాన్ని నిద్ర లేపుతున్నారు.ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పదుల సంఖ్యలో మహిళా మణులులాస్యనందిత ని కలిసి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు.అలాగే పనిలో పనిగా సిఎం కేసిఆర్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా లాస్యనందిత పేరుప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు స్థానిక మహిళలు.అలాగే బోర్డు పరిధిలో ఉన్న మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతోలాస్యనందిత ను గెలుపిస్తామన్నారు.సంక్షేమానికి పెద్దపీటం వేస్తున్న సిఎం కేసిఆర్ కు కంటోన్మెంట్లో నియోజకవర్గం మహిళలంతా ధన్యవాదాలు తెలిపారు.

# పార్లమెంటు లో ఎ,బి,సి,డి వర్గీకరణ బిల్లు పెట్టాల్సిందే కిషన్ మాదిగ



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ శీతాకాల సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదం తెలుపాలని, లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ విశ్వరూపానిక బలి అవుతారని హెచ్చరించారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ.ఇప్పటిదాకా కాలయాపన చేస్తూ మాదిగల ఆత్మగౌరవాన్ని తక్కువ చేస్తూ వ్యవహరించడం కేంద్రానిధి సరైన సాంప్రదాయం కాదన్నారు కిషన్మాదిగ .గడిచిన పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాల్సిన బిల్లును పదే పదే వాయిదాలు వేస్తూ దళితులకు రాజ్యాంగ బద్దంగా న్యాయం జరిగట్లేదని అడ్డుపడుతున్న వారికి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో దళితులు బుద్ది చెబుతారని కిషన్హెచ్చరించారు.అలాగే రాష్ట్రం ప్రభుత్వంపైన కూడా మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో దళితులను చిన్న చూపు చూస్తున్న బిఆరెఎస్ ప్రభుత్వానికి త్వరలోనే నూకలు చెల్లుతాయి.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి దళితముద్దు బిడ్డకు “దళిత బంధువు”ఇవ్వాల్సిన బాధ్యత సర్కారుదే,అలాంటిది కొంతమందికి ఇచ్చి, మిగితా వాళ్ళకు మొండి చేయిచూపించడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.రాష్ట్రం లో ప్రతి జాతి ముద్దు బిడ్డలకు దళిత బంధువు వచ్చే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు కిషన్ మాదిగ.శీతకాల సమావేశలో వర్గీకరణ బిల్లు పెట్టాల్సిందే, లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ విశ్వరూపం పాలకులు చవి చూడాల్సిందే అంటూ, రాష్ట్రంలో నిరసన కార్యక్రమాలు చేయాలని ఈ రోజుఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోఉన్న ఆరో వార్డులో ఎన్ఐఎం హెచ్ రహదారి పై మహా దీక్ష కొనసాగిస్తున్నారు ఎమ్మార్పీఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో జాతి ముద్దు బిడ్డలుదరువు వేస్తూ వారి ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నరసింహ ,కాంపల్లి శ్రీకాంత్, విష్ణుమాదిగ,గుండా మాల వివేక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ బావర్చి సర్కిల్లో శనివారం సాయంత్రం ఎన్.ఎం.సీ తెలుగు యువత ఆధ్వర్యంలో ఏపీ సీఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.సీ టీడీపీ అధ్యక్షులు కరుటూరి అనిల్ మాట్లాడుతూ ఎలాంటి ప్రాథమిక ఆధారాలు చూపకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై వివిధ సెక్షన్ల పేరుతో అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇది కేవలం సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలో భాగమేనని విమర్శించారు. అపార పాలన అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు వంటి ఒక గొప్ప వ్యక్తిని తెల్లవారుజామున ఈ విధంగా జగన్ ప్రభుత్వం అరెస్టు చేయించడం దారుణమని, చంద్రబాబునాయుడు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, సీఎం జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు నినాదాలు చేశారు. వెంటనే చంద్రబాబునాయుడును విడుదల చేయాలని, లేనట్టైతే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు గూడూరు మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు అనంతయ్య, పవన్, సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్, ప్రసన్న కుమార్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**మేడ్చల్** తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో త్రైలోక్య మోహన చండీ హోమం ను నిర్వహించారు మంత్రి మల్లారెడ్డి,కుటుంబసభ్యులు..ఈ త్రైలోక్య మోహన చండీ హోమం కార్యక్రమానికి ఎంఎల్ఏ వివేకానంద,ఎంఎల్ సి శంభీపూర్ రాజు,సురభివాణి దేవి తో పాటు పలువురు నాయకులు హజరై త్రైలోక్య మోహన చండీ హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.మేడ్చల్ నియోజకవర్గ డ్వాక్రా మహిళలందరికి తన బర్త్ డే ను పురస్కరించుకొని ఫ్రీ మెడికల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ చేశారు మంత్రి మల్లారెడ్డి..మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తన బర్త్ డే సందర్భంగా చండీ యాగం నిర్వహించామని మళ్లీ సియం కేసిఆర్ భారీ మెజారిటీ తో ప్రభుత్వాన్ని ఎర్పాటుచేయాలని యాగం నిర్వహించామన్నారు..తన బర్త్ డే సందర్బంగా తన మేడ్చల్ నియోజకవర్గ డ్వాక్రా గ్రూప్ మహిళలందరికి ఫ్రీ హెల్త్ కార్డ్స్ మంజూరు చేశామని అన్నారు..దేవుడి దయ కేసిఆర్ ఆశీర్వాదంతో ప్రజాసేవే లక్ష్యంగా కుటుంబమంత ప్రజాసేవ చేస్తున్నామన్నారు..దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో సియం కేసిఆర్ ముందుచూపుతో నెం1రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం సిద్దించిందన్నారు..మల్లారెడ్డి మెడికల్ హబ్ డైరెక్టర్ ప్రీతిరెడ్డి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి భాదలనుండి విముక్తి కలిగించే అమ్మవారిని రాష్ట్ర ప్రజలను,దేశ ప్రజలను చల్లగా చూడాలని యాగం చేసినట్టు తెలిపారు..రాష్ట్రంలో మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు మరిన్ని సంక్షేమపలాలు అందేలా చూడాలని అమ్మవారిని కోరినట్టు మీడియాకి తెలిపారు..

## తెలంగాణ పోలీస్ సామాజిక, డిజిటల్ ను ప్రశంసించిన లోక్‌సభ సెక్రటేరియట్ బృందం



**హైదరాబాద్ :** తెలంగాణ పోలీస్ సామాజిక, డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రజలకు అత్యంత వేగంగా సేవలు అందిస్తున్నదని లోక్‌సభ సెక్రటేరియట్ సీనియర్ అధికారుల బృం దం ప్రశంసించింది. చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఇటీవల మీడియా మేనేజ్‌మెంట్, డిజిటల్ పీఆర్ సామర్థ్య నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశంలోని ప్రభుత్వశాఖల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పీఆర్ మేనేజ్‌మెంట్ ప్రజలకు అత్యంత చేరువలో ఉన్నదని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారులు కితాబిచ్చారు.సామాజిక మాధ్యమాల్లో తమకున్న పరిమితులతో చట్టబద్ధంగా ప్రజలకు సరై న అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారని కొనియాడారు.

ఈ సందర్భంగా తెలంగాణ పోలీసుల సోషల్‌మీడియా, పీఆర్ మేనేజ్‌మెంట్‌పై బృందానికి రాష్ట్ర అధికారులు పలు విషయాలను తెలియజేశారు. 'ప్రతి ఠాణా కు సామాజిక మాధ్యమాల్లో ఖాతా తెరిచి వాటి ద్వారా స్థానిక ప్రజలను అప్రమత్తం చేస్తూ సమాచారాన్ని చేరవేస్తున్నాం. ప్రజలకు పోలీసులు చేరువ కావడానికి వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తూ, చైతన్యపరిచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల గచ్చిబౌలీ మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో జంక్షన్‌లో ఒక వైపు రోడ్డు పూర్తిగా మూసివేయాల్సి వచ్చింది.సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు అవగాహన కల్పించాం. ఐటీ ఉద్యోగుల అభిప్రాయాలను, సలహాలు, సూచనలు తీసుకొని తగిన ఏర్పాట్లు చేశాం. నేరం చేస్తే ఎలాంటి శిక్షలు పడుతాయన్నదానిపై డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తు న్నాం. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దోచేస్తున్న ముఠాను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారు. దీంతో ప్రజల్లో వ్యక్తిగత సమాచార భద్రత ఎం త వరకు సురక్షితం అన్న అంశంపై చర్చ మొదలైంది. దీన్ని గుర్తించిన కేంద్రం వెంటనే పార్లమెంట్‌లో డాటా ప్రొటెక్షన్ బిల్లు పెట్టింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ సోషల్‌మీడియా అత్యంత ప్రభావితంగా ఉపయోగించుకోవటం వల్లే ఈ అద్భుతాలు జరిగాయి' అని వివరించారు. లోక్‌సభ సెక్రటేరియట్ అధికారుల బృందం ఈ అంశాలపై ఆసక్తి ప్రదర్శించింది.

## ప్రకాష్ గౌడ్ ద్వాదశి దినకర్మకు హాజరైన మంత్రి వేముల



**భీంగల్** టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు పార్టీ సీనియర్ నాయకుడు,భీంగల్ మండల మాజీ జెడ్పిటిసి కొండ ప్రకాష్ గౌడ్ ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం చెప్పారు.

## గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

**వికారాబాద్ :** గత 10 ఏళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా మేకలను ,గొర్రెలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులను పోలీసులు పట్టుకున్నారు .రాత్రి వేళల్లో మేకలను, గొర్రెల దోగతన్నానికి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చంగోముల్ పోలీసులు పట్టుకున్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన మల్కపురం రాములుకు చెందిన 20 గొర్రెలను పోలంవద్ద నుండి గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని చెంగోముల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు . మరో వ్యక్తి చేవెళ్ల మండలం అల్లాడ గ్రామానికి చెందిన మానేయకు చెందిన 20 గొర్రెలను దొంగిలించారు.

జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు చెంగోముల్ పోలీసులు, జిల్లా ఇఇబ పోలీసులతో కలిసి సామూహికంగా చేసిన దర్యాప్తులో సెల్ ఫోన్ సిగ్నల్, టెక్నికల్, సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కర్నూల్ జిల్లా చెందిన ఎనిమిది మంది దొంగల ముఠాలో యమ్మూర్, దేవనకొండ, పెద్ద కడవూర్ మండలాలకు చెందిన ఉప్పరి రామాంజనేయులు, ఉప్పరీ బోడన్న, షేక్ బడేశా వాలి, సైయద్ బడేశా వాలి బోయ నరేశ్ లుగా పోలీసులు గుర్తించారు.

పూడురు మండలంలో దొంగిలించిన గొర్రెలను జియ్యాగూడ గొర్రెల సంతలో విక్రయించడానికి రాగా అఊా బృందంతో కలిసి చన్గోముల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరిగి అఎ కార్యాలయంలో పోలీసులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితులను మిడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా పరిగి ఆూఖ కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలకు దూరంగా, పొలాల వద్ద ఉండే గొర్రెలను టార్గెట్ గా చేసుకొని , ఈ ముఠా అధునుచుసి దొంగ తనానికి పాల్పడుతున్నారని తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో సైతం గొర్రెల దొంగతానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. ఈ మూఠలో మొత్తం 8 మంది ఉన్నట్లు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు డీఎస్పీ తెలిపారు ,ఐదు మంది నిందితులతో పాటు దొంగతనానికి గురైన 40 గొర్రెలను, రెండు బొలెరో వాహనాలు,5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసినట్లు ఆూఖ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న మిగతా ముగ్గురిని కూడా అతి తొందరలో పట్టుకుంటామని తెలిపారు

# "ఎమ్మెల్యే"ల బంధుగా మారిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- "దళిత బంధు"కు పారదర్శకత వర్తించదా...
- మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలి
- ఎన్నికల షెడ్యూల్ రాకముందే గ్రౌండింగ్ పూర్తి చేయాలి
- తెలంగాణలో అత్యధికంగా దగా పడింది దళిత సమాజమే
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ



**జగిత్యాల** :గృహాలక్ష్మి, బీసీ , మైనార్టీ , దళిత బంధు అనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేల బంధుగా మారిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకే కాకుండా కంప్యూటర్ ఆధారిత అర్హుల ఎంపిక అన్ని పథకాలకు వర్తింపజేయాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల లోపేదళిత బంధు గ్రౌండింగ్ చేయకుండ దళితులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండ, అవినీతికి తావులేకుండ పారదర్శకత కోసం కంప్యూటర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని చెబుతున్న మంత్రి కేటీఆర్ పారదర్శకత కేవలం డబుల్ బెడ్ రూం పథకానికేనా..అన్ని సంక్షేమ పథకాలకు వర్తిస్తుందా లేదా మంత్రి సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పాలనలో అర్హులందరికి ఇళ్ల కేటాయింపు, స్థల సేకరణ చేపట్టామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూం పథకం కనుమరుగైందని, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు బీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మించినవేనన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం పదేళ్లలో రెట్టింపు కాగా, స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పేరిట రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని రూ. 3లక్షలకు కుదించారనీ విమర్శించారు. 2022-23లో స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం కోసం రూ.12 వేల కోట్లు కేటాయించి, బడ్జెట్లో ఆమోదించినా ఒక్క ఇల్లు నిర్మించక రూపాయి కూడా ఖర్చు చేయలేదని జీవన్ రెడ్డి విమర్శించారు.అలాగే2023-24లో సైతం మరోమారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారి కోసం రూ.12 వేల కోట్లు కేటాయించినా, ఆచరణ ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అత్యధికంగా దగా చేయబడింది దళిత సమాజమేనని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళితులకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ తోపాటు జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాల్లో సైతం నిధులు కేటాయించాలని పేర్కొన్నారని ఈ మేరకు దళితుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి, బడ్జెట్లో ఆమోదించిన రూ.40వేల కోట్ల నిధులను వెచ్చించకుండ దళితుల హక్కులు కాలరాశారని విమర్శించారు. దళితబంధు పథకం అర్హుల ఎంపిక ప్రక్రియలో కలెక్టర్ తోపాటు ప్రజాప్రతినిధులని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసి రెండున్నర నెలలు గుడుస్తున్నా ఇంకా స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ఎమ్మెల్యేనా..ఎంపీయా.. సర్పంచా ఎవరో చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.దళిత బంధు అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించేలా దరఖాస్తులు ఎక్కడ స్వీకరిస్తారు.. గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేస్తారా.. ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాత్ర ఏమిటీ.. వంటి అంశాలపై కలెక్టర్ పత్రికాముఖంగా ప్రకటన చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. దళిత బంధు ఎంపికలో వితంతువులు, ఒంటరి మహిళలకు, ఇప్పటి వరకు లబ్ధి పొందని కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఎస్సీ , బీసీ , మైనార్టీ సెల్ స్వయం ఉపాధి పథకాలకు నిధులు మంజూరు చేయడం నిలిపివేశారని ఆరోపించారు. సంక్షేమ పథకం కావాలంటే అర్హులు ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఎద్దేవా చేస్తూనే ఇదేనా పారదర్శకత.. ఇదేనా ప్రజాస్వామ్యం.. బీసీ బంధు, మైనార్టీ బంధుకు పారదర్శకత వర్తించదా అని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కంప్యూటర్ ఆధారిత ఎంపిక చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేశ్ బాబు, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్, నాయకులు దాసరి సతీశ్, నక్క రమేశ్, దులూరి సాయి, చందా రాధాకిషన్,మహిపాల్ , కాంగ్రెస్ పార్టీ జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, బందారు స్వామి, జిల్లా మత్స్యశాఖ విభాగం అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు పాల్గొన్నారు.

# జగిత్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా డా.శైలేందర్ రెడ్డి దరఖాస్తు

**జగిత్యాల :** జగిత్యాల అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని బిజెపి నాయకులు డా.ఎడమల శైలేందర్ రెడ్డి హైద్రాబాద్ లోని బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేశారు. శనివారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్ ను ఆశిస్తూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.శైలేందర్ రెడ్డి తన అప్లికేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా డా.శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వతహాగా వైద్యుడిగా నియోజకవర్గ ప్రజలకు సూపరిచితుడనన్నారు. బీజేపీలో చేరిన నాటి నుంచి ప్రజల మధ్యలో ఉంటూ బిజెపి లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉన్నానన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ తన దరఖాస్తును పరిశీలించి పోటీకి అవకాశం ఇస్తే విజయం సాధించేందుకు అందరి సహకారంతో కృషిచేస్తానని డా.శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ఆయన వెంట సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కోశాధికారి కొక్కిన సత్యం గౌడ్, కోటగిరి వినయ్ కుమార్, బండపల్లి రాజశేఖర్, బద్దం వేణుగోపాల్ రెడ్డి లు ఉన్నారు.



## రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారు

**విశాఖపట్నం** 16 నెలలు జైల్లో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి.. 16 నిమిషాలైనా చంద్రబాబుని జైల్లో ఉంచాలనుకుం టున్నారని టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుపై ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇలాంటి సైకోకి రాష్ట్రా న్ని అప్పగించామన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టల మార్చుతున్నారని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. గతంలో ఇలాగే ఎన్నో అక్రమ కేసులు పెట్టారని, అయినా.. కడిగిన ముత్యంలా బయ టకు వచ్చారన్నారు. జగన్ పిచ్చి పరాకాష్టకు చేరుతున్నట్లుగా ఉందని ఆమె విమర్శించారు. ప్రజల్లో చంద్రబా బు ఆదరణ చూడలేక, దుర్మార్గంగా అరెస్ట్ చేశారుని, తాడేపల్లి పిల్లి, తాడేపల్లిలో లేకుండా లండన్ నుండి ఆపరేట్ చేస్తున్నారన్నారు. అలాగే టీడీపీ నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని ఆమె అన్నారు.

## ఇనుగుర్తికి ఎంపీ వద్దిరాజు అంబులెన్స్ అందజేత

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరోసారి తన పెద్ద మనస్సు చాటుకున్నారు.తన సొంతూరు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి అంబులెన్స్ అందించారు.రవిచంద్ర తాను ఎంపీ అయిన కొద్ది రోజుల్లోనే ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఇనుగుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయించడమే కాక అన్ని విధాలా అభివృద్ధిపరుస్తున్నారు.తాజాగా ఇప్పుడు తన ఎంపీ నిధుల నుంచి నిధులు మంజూరు చేసి ఇనుగుర్తి,దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజల అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ అందించారు.దీనిని శనివారం వారి సోదరులు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్ లతో కలిసి స్థానిక శాసనసభ్యుడు శంకర్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అంబరీష్, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ రాంమూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,సంబంధిత అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన

### - మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి...

**చాగలమర్రి** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడకండి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలియజేశారు..సుండుపల్లె పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం హాస్యస్పదంగా ఉందని ఆయన తెలియజేశారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు శనివారం సుండుపల్లె పోలీస్ స్టేషన్లో ఆయనను నిర్బంధించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉంటూ చంద్రబాబు నాయుడును అరెస్టు చేసేందుకు కుట్రపన్నారని విమర్శించారు.రాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేయడం చూస్తుంటే అసలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నమా లేదా అని అనిపిస్తోందని అన్నారు. చట్టాలను గౌరవించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అలాంటి వ్యక్తిని అర్ధరాత్రి నిర్బంధించడం సిగ్గుచేటు అన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ దారుణం

### - అరెస్ట్ ఈరు అభ్యంతరకరం: సిపిఎం

విజయవాడ,సెప్టెంబర్9(ఆర్ఎన్ఎ): టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అర్ధరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడి చేసి, జనాన్ని భయభ్రాంతులకు గురిచేసి, తెల్లవారుజామున అరెస్టు చేయటం బాధాకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్దంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చందద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన టిడిపి కార్యకర్తలను రాష్ట్రవ్యాపితంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, ఆయన కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. చంద్రబాబుతోపాటు వివిధ ప్రాంతాల్లో అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలన్నారు.

### చంద్రగిరి టి.డి.పి ఎం.ఎల్. ఏ అభ్యర్థి

## పులివర్తి నాని ఖండన...



**తిరుపతి** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని చంద్రగిరి టి.డి.పి ఎం.ఎల్. ఏ అభ్యర్థి పులివర్తి నాని దుయ్యబట్టారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో తన పల్లి రఘునాధ రిసార్ట్స్ వద్ద గల పులివర్తి నాని ఇంటి వద్ద పులివర్తి నానిని హౌజ్ అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా పులివర్తి నాని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగానే నారా చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసిందని ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎఫ్ఐఆర్ కాపీలో నారా చంద్రబాబునాయుడు పేరు లేకపోయినా అరెస్టు చేయడం అమానుష్యమని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యలు ఇలాగే కొనసాగితే రాబోయే 2024 ఎలక్షన్లలో ప్రజా కోర్టులో గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అమ్మిలినేని మధు టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గోతుల దొడ్డి గ్రామం లో బాబు షురిటీ -భవిష్యత్తూ గ్యారెంటీకార్యక్రమం



**కౌతాళం** భవిష్యత్తులో ప్రజలకు బాబు శ్యురిటి భవిష్యత్తు గ్యారంటీ మైనిఫెస్ట్ లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కావాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రిని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం సీనియర్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలో గోతులదొడ్డి గ్రామములో బాబు షురిటి - భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమములో గ్రామ ప్రజలకు వివరిస్తూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం. పథకం కింద ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా 15000 ఇస్తు, ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ, ప్రతీ ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారని, విద్యార్థులకు నిరుద్యోగ యువతకు నెలకు 3000 వారి భవిషత్తు చదువు కోసం అసరా ఇస్తు, ఈ 4 సంవత్సరాలు 4 నెలలు జగన్ ప్రభుత్వం మీద విసుగు చెందారని,ఈ రాష్ట్ర బాగు కోసం ప్రతి ఇంటి నుండి ఒకరు కదం తొక్కాలని , చదువుకొనే విద్యార్థి ఉద్యోగం రావాలంటే బాబూ రావాలని, ప్రతి ఏటా మొదటి నెలలో జాబ్ క్యాలెండార్ విడుదల చేస్తారని . రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలించుకునేందుకు ప్రతి కర్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు గోవిందు, మహంతేష్, సోమేష్, నాగరాజు, దుర్గాయ్య, సోము , నాగేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్కిల్ స్కామ్ మొత్తం చంద్రబాబు కనుసన్నల్లోనే

డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో రూ.550 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి రూ.371 కోట్లు నష్టం జరిగిందని నకిలీ ఇన్వాయిస్‌లతో షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారన్నారు. ఫండ్స్ ఏమయ్యాయి అన్నది తేలాల్సి ఉందని.. చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసన్నారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని.. ఈడీ, జీఎస్టీ కూడా దీనిపై దర్యాప్తు చేశాయన్నారు. ఈ విచారణలో చంద్రబాబు ప్రధాన లబ్ధిదారుడిగా తేలిందని.. న్యాయపరంగా అన్ని చర్యలు తీసుకుని అరెస్ట్ చేశామన్నారు. ఈ ఆర్థిక కుట్రకు 10 ఏళ్ల శిక్ష పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్పొరేషన్‌కు సంబంధించి రూ.371 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండానే నిధులు కాజేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. ఘంటా సుబ్బారావుకు నాలుగు పదవులు ఇచ్చారని చంద్రబాబు కనుసన్నల్లోనే ఈ స్కామ్ జరిగిందన్నారు. డిజైన్ టెక్ అనే సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేశారని కొన్ని షెల్ కంపెనీలకు బదిలీ చేశారన్నారు. నిధులు మళ్లింపుపై చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందని ఈ స్కామ్‌కు సంబంధించి డాక్యుమెంట్లు కూడా మాయం చేశారన్నారు. మరిన్ని విషయాలు బయటకు రావాలంటే చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందన్నారు. అన్ని విషయాలు బయటకు రావాలంటే చంద్రబాబును కస్టడీకి తీసుకోవాలని ఆధారాలన్నీ కోర్టుకు సమర్పిస్తామన్నారు. ఏ డబ్బులు ఖర్చు చేయకుండానే రూ.371 కోట్లను షెల్ కంపెనీలకు మళ్లించారన్నారు. సాక్షులను ప్రభావితం చేస్తారనే చంద్రబాబును అరెస్ట్ చేశామన్నారు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ మంత్రి లోకేష్‌ను కూడా ప్రశ్నించాల్సి ఉందన్నారు. లోకేష్, కిలారు రాజేష్ పాత్రపై విచారణ చేయాల్సి ఉందని లోకేష్ పాత్ర ఏపీ డెవలప్‌మెంట్‌లోనే కాకుండా ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు డైవర్షన్ కేసుల్లో కూడా ఉందని దీనిపైన సీరియస్‌గా విచారణ జరుగుతోందన్నారు. ముఖ్యమైన పత్రాల మాయం వెనుక చంద్రబాబు కుట్ర ఉందని దర్యాప్తులో మరిన్ని విషయాలు బయటకు రావాల్సి ఉందన్నారు.టీడీపీ హయాంలో కేబినెట్ ఆమోదం లేకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటైందని సంజయ్ తెలిపారు. ఘంటా సుబ్బారావు ఎండీగా, సీతంరాజు వ్యవహరించారని ఉద్దేశపూర్వకంగానే సుబ్బారావుకు నాలుగు పదవులు ఇచ్చారన్నారు. ఈయన కార్పొరేషన్ ఎండీగా, సీఈఓగా, ఉన్నత విద్యా మండలి సలహాదారుగా, సీఎం సలహాదారుగా నియమించారన్నారు. ఈ ఒప్పందానికి డిజైన్ టెక్ ప్రధాన సూత్రధారి అన్నారు. డిజైన్ టెక్‌కి సంబంధించిన భాస్కర్ భార్య అపర్ణ యూపీ కేడర్ అని స్కిల్ కార్పొరేషన్ డిప్యూటీ సీఈఓగా వచ్చారన్నారు. నిధుల విషయంలో ఆర్థిక శాఖ, సీఎస్ అభ్యంతరాలని పట్టించుకోలేదన్నారు. రూ.58 కోట్ల సాఫ్ట్‌వేర్‌ని రూ.మూడు వేల కోట్ల ప్రాజెక్ట్‌గా చూపించారన్నారు. కుంభకోణంలో కీలక వ్యక్తి అయిన డిజైన్ టెక్‌కి చెందిన మనోజ్ విదేశాలకు పారిపోయారు అన్నారు. చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్ కూడా అమెరికా పారిపోయారన్నారు. ప్రభుత్వ ధనం ఎవరెవరి ఖాతాల్లోకి అక్రమంగా మళ్లించారో సీఐడీ దర్యాప్తు చేస్తోందన్నారు. చంద్రబాబుని విజయవాడకి తీసుకువస్తున్నామని వైద్య పరీక్షల తర్వాత సాయంత్రానికి కోర్టులో ప్రవేశపెడతామన్నారు. విదేశాలకి పారిపోయిన కీలక నిందితుల కోసం ఇంటర్ పోల్ తీసుకుంటామని రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేస్తామన్నారు.

# కాంగ్రెస్ సీట్లకు ఫుల్ డిమాండ్

తాజాగా రాష్ట్రంలో వామపక్షాల పార్టీలో చర్చలు జరిపిన కాంగ్రెస్ అధిష్టానం పొత్తు దిశగా అడుగులు వేస్తోంది. అంతటితో ఆగకుండా తమ బలాన్ని పెంచుకునేందుకు ఇతర పార్టీలతో పొత్తులకు యత్నిస్తోంది. తాజాగా బీఎస్పీతో పొత్తు పెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకారం తెలిపిందని సమాచారం. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమి ఇండియా లో ఇప్పటికే కాంగ్రెస్, బీఎస్పీ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోను ఆ రెండు పార్టీలు పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది.

## ముగ్గురికి ప్రయోజనం

ఇప్పటికే వామపక్షాలు, బీఎస్పీ ఓటు శాతంపై రాష్ట్ర వ్యాప్తంగా సునీల్ కనుగోలు సర్వే నిర్వహించారు. ఇందులో వామపక్షాలకు 1.5 శాతం ఓటర్లు ఉన్నట్లు గుర్తించారని, ప్రవీణ్ కుమార్ సారధ్యంలోని బీఎస్పీ పార్టీ ఓటు శాతం 1 నుంచి 3 శాతానికి ఓట్లు పెంచుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే కాంగ్రెస్ ఈ రెండు పార్టీలతో స్నేహపూర్వకం, సానుకూలంగానే ఉంటూ వస్తోంది. దీంతో బీఎస్పీ, వామపక్షాలతో పొత్తులకు ఇబ్బంది ఉండదని, సీట్లు సర్దుబాటు చేసుకుంటే మూడు పార్టీల ఓట్లు బదలాయించుకునేలా ముందుకు సాగాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఫలితంగా అన్ని పార్టీలు ప్రయోజనం పొందవచ్చని కాంగ్రెస్ నేతలు చెప్పినట్లు సమాచారం.

## పది సీట్లు అడుగుతున్న బీఎస్పీ, వామపక్షాలు

అయితే రాష్ట్రంలో తమ పార్టీ బలంగా ఉన్న పది స్థానాల్లో సీట్లు కేటాయించాలని బీఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కోరగా సీపీఐ, సీపీఎం సైతం తమకు పది స్థానాలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అయితే ఇప్పటికే కాంగ్రెస్‌లో సీట్ల కోసం ఒత్తిడి అధికంగా ఉంది. దీంతో సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా సీట్లను సర్దుబాటు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో బీఎస్పీ 10కి రెండు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పినట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ సమాధానం కోసం కాంగ్రెస్ ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

## ప్రవీణ్ కుమార్‌కే కాగజ్ నగర్ సీటు

ఇప్పటికే సిర్పూర్ కాగజ్ నగర్‌లో నిర్వహించిన సర్వేలో ప్రవీణ్ కుమార్‌కు అనుకూలంగా ఉండడంతో ఆ స్థానాన్ని ఆయనకు ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. అదనంగా మరో సీటు ఆదిలాబాద్‌లో ఇచ్చి బీఎస్పీకి నచ్చజెప్పాలని కాంగ్రెస్ యోచిస్తోంది. మునుగోడు, వైరా, కొత్తగూడెం, బెల్లంపల్లి, హుస్నాబాద్ కేటాయించాలని సీపీఐ కోరగా, ఇబ్రహీంపట్నం, భద్రాచలం, పాలేరు, మిర్యాలగూడ, పినపాక టికెట్లు కావాలని సీపీఎం కోరుతన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయా పార్టీలకు చెరో రెండు స్థానాలు ఇచ్చి ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇవ్వాలని పార్టీ అధిష్టానం సూచించినట్లు సమాచారం.

## 17న పెద్ద ఎత్తున చేరికలు

అధికార బీఆర్ఎస్లో అసంతృప్తిగా ఉన్న పలువురు కీలక నేతలు హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం దాదాపుగా ఖరారైంది.

ఈ నెల 17న బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో పార్టీలో పెద్ద ఎత్తున నేతల చేరికలు ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మైనం పల్లి హనుంతరావు మెదక్ సీటుతో పాటు మరో స్థానం ఇవ్వాలని కోరుతుండడంతో మెదక్‌కు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. మరో సీటు కావాలంటే కూకట్ పల్లి నుంచి పోటీ చేయాలని సూచించినట్లు సమాచారం. అలాగే వేముల వీరేశం, యెన్నం శ్రీనివాసులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. వీరంతా సోనియా, రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. అలాగే తుమ్మల నాగేశ్వర రావు పార్టీలో చేరితే ఖమ్మం లేదా పాలారు సీటు కేటాయించే అవకాశం ఉంది. మరోవైపు పార్టీలో అసంతృప్తితో ఉన్న ఎంపీ కోమటిరెడ్డికి త్వరలోనే సముచిత స్థానం కల్పిస్తామని కేసీ వేణుగోపాల్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# 28న ముస్లిం ర్యాలీల రద్దు

**హైదరాబాద్ :** ఎంతో పవిత్రంగా భావించే ఎంతో సంతోషంగా జరుపుకుంటే మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు మిలాదున్ నబి సంబరాలను రద్దు చేసుకున్నారు ముస్లిం మత పెద్దలు. గణేష్ నిమర్జనం మిలాదున్ నబి ఒకే రోజు రావడం ప్రజలకు చాలా ఆనందంగా ఉంటే మరోవైపు అదే రోజు రెండు వర్గాలకి ఇబ్బందులు కలుగుతాయేమోనని ఉన్నత స్థాయి అధికారులు ఇరు వర్గాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మిలాదున్ నబి రోజు పాత బస్తీలో సుమారు 40 ముస్లిం సంస్థలు వందలాది మంది ప్రజలతో శాంతియుత ర్యాలీలు నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం మిలాదున్ నబి ఊరేగింపు ఒకే రోజు రావడంతో.. విగ్రహ నిమర్జనంలో ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తగా మిలాదున్ నబి ర్యాలీలు రద్దు చేస్తున్నట్టు పాతబస్తీ మత పెద్దలు దక్షిణ మండలం డీసీపీతో ప్రత్యేక సమావేశం అనంతరం వెల్లడించారు.ఎంతో ఉత్కంఠ లేపిన మిలాదున్ నబి ర్యాలీలపై పోలీసులు ఉన్నత స్థాయి అధికారులు పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఒకే రోజు రెండు వర్గాలకి పండగలు రావడంతో నిమర్జనం రోజు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా ముస్లిం సంస్థలను ఒప్పించడంలో దక్షిణ మండలం డిసిపి చాలావరకు విజయం సాధించారు. బహుశా చరిత్రలో మిలాదున్ నబి ర్యాలీలో రద్దు చేసుకోవడం ఇదే మొదటిసారి ఉండవచ్చు.మరోవైపు ఎవరైనా ర్యాలీలు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే పోలీస్ అనుమతులు తీసుకోవాలని పోలీసుల సూచనల మేరకే నడుచుకోవాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఇద్దరి పండుగలు ఒకేరోజు రావడంతో ఒకరి వల్ల మరొకరికి ఇబ్బందులు కలగాకుండా ఉండటానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశమైన మత పెద్దలు వెల్లడించారు. మత పెద్దల వెల్లడితో అటు పోలీసు అంతరాంగం ఇటు ఆందోళనలో ఉన్న ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు.పాత బస్తి లాంటి సెన్సిటివ్ ఏరియాలో మత పెద్దలని ప్రజలని ఏకతాటిపై తీసుకువచ్చి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ముస్లిం మత పెద్దలను ఒప్పించడంలో దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య విజయం సాధించారంటూ ముస్లిం సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# తెలంగాణ వ్యాప్తంగా ఎనిమిది చోట్ల ఎన్ఐఏ సోదాలు

రైడ్స్ చేశారు. ఈ తనిఖీల్లో ఎన్ఐఏ అధికారులు పెద్ద ఎత్తున డ్రోన్లు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. 12 మందిపై కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి భారీగా పేలుడు పదార్థాలు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు ఆధారంగా ఆగస్టులో మరో కేసు నమోదు చేసిన ఎన్ఐఏ అధికారులు ఆ కేసు పై కూడా విచారణ చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ కలిపి మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు చేశారు. కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ప్రస్తుతం నిపుణులు విశ్లేషిస్తున్నారు. మావోయిస్టులకు ఆయుధాలు, సామాగ్రిని సరఫరా చేస్తున్న అభియోగాలపై దర్యాప్తు చేస్తున్నారు. గతంలో పట్టుబడిన ముగ్గురి ప్రాథమిక విచారణలో పీపుల్స్ వార్ పేరుతో మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. దేశవాళీ తుపాకులను తయారు చేసి వాటిని మావోయిస్టులకు పంపుతున్నారని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి సీపీఐ మావోయిస్టు పార్టీ యువకులను రిక్రూట్‌మెంట్ చెసినట్లు ఎన్ఐఏ పేర్కొంది.

## మావోయిస్టులకు ఆయుధాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎలా వస్తున్నాయి?

కాలంతో పాటు అప్‌డేట్ అవుతున్నారు మావోయిస్టులు. ఆధునాతన ఆయుధాలు సమకూర్చుకుంటున్నారు. నూతన పోరాట పద్ధతులపై పట్టు సాధిస్తున్నారు. మరి మావోయిస్టులకు అధునాతన ఆయుధాలు ఎక్కడి నుంచీ వస్తున్నాయి? సరఫరా ఎలా జరుగుతోంది. అనే వాటిపై ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు దృష్టి పెట్టారు. ఛత్తీస్ గఢ్ లో 2019లో మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ ఆర్మీ ఉపయోగించే హెక్లెర్, కోచ్ జీ3 రైఫిల్‌లను మావోల నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2018లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్. జర్మనీలో తయారైన రైఫిల్, యూఎస్ సబ్- మెషిన్ గన్ స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని కొన్ని చోట్ల మావోయిస్టులకు కీలక స్థావరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రతీ ఏటా మావోయిస్టులు దాచిన అనేక ఆయుధ డంప్‌లను పోలీసులు వెలికి తీస్తున్నారు. 2021 ఏప్రిల్ 3న ములుగు మండలంలో ఒక పోడు భూమిలో దాచిన ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. భూమిలో స్టీల్ బక్కెట్‌లలో పెట్టిన వందలాది తూటాలు, డిటోనేటర్లు వెలికితీశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ఐఏ సోదాలు సోదాలు నిర్వహించడం కలకలం కలకలం రేపుతోంది. అదుపులోకు భారీగా పేలుడు పదార్థాలు లభించడంతో దీని వెనుక ఎవరెవరున్నారు? వీరి ఆలోచన ఏమిటని అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలు కష్టాలను తీర్చే ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి

## ఎత్తిపోతల ప్రారంభోత్సవ సభపై సచివాలయంలో సమీక్ష

తొలిగిపోనున్నాయన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలువనుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లా భూములకు సైతం నీళ్లు అందిస్తామన్నారు.గోదావరి బేసిన్‌లో కాళేశ్వరం, కృష్ణా బేసిన్‌లో పాలమూరు-రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కట్టిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టు విశిష్టతను తెలిపేలా గొప్పగా సంబరాలు చేసుకోవాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అయితే తెలంగాణ సాగునీటి రంగంలో ప్రాజెక్టులు సంతృప్త స్థాయిలో పూర్తి అవుతాయన్నారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న గొప్ప ప్రాజెక్టు పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కట్టిన ప్రాజెక్టులను చూస్తుంటే.. కేవలం తెలంగాణ బిడ్డగానే కాకుండా భారతదేశ పౌరుడిగా కూడా గర్వంగా ఉందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం వెనుక 2001 నుంచి తెలంగాణ ప్రజలు కన్న కలలు ఉన్నాయని తెలిపారు. ఉద్యమకాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ప్రజల కష్టాలను తీర్చనుందన్నారు.పాలమూరు ఎత్తిపోతల అనేక అడ్డంకులను దాటుకుని కేసీఆర్ పట్టుదలతో పూర్తయిన ప్రాజెక్టుపాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల అని మంత్రి తెలిపారు. రైతుల పొలాలకు సాగునీటితో పాటు, రాజధాని ప్రజల తాగునీటి అవసరాలు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి పాలనలో తీవ్ర దుర్భిక్షం ఎదుర్కొన్న పాలమూరు వాసుల నీటికష్టాలు తీరనున్నాయని 16వ తేదీన ప్రారంభించే ప్రాజెక్టుతో నూతన శోభ రాబోతుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భాన్ని గొప్పగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవ సభ ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబరాలు చేసుకోవాలని సూచించారు.

# ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు మార్గం

పాల్గొన్న మంత్రి కేటీఆర్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు.ఏ నగరమైన ఒక రోజులో నిర్మాణం కాదని కానీ ప్రభుత్వాలు, పాలకులు సరైన ప్రణాళికతో ముందుకెళ్తే మాత్రం నగరాలను అద్భుతంగా తీర్చిదిదొచ్చని కేటీఆర్ చెప్పుకొచ్చారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల కల్పనపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. సర్కారు చేపట్టిన ఆయా కార్యక్రమాల సత్ఫలితాలను ప్రపంచమంతా చూస్తోందని వివరించారు. ఒకప్పుడు హైదరాబాద్ కరెంటు కోతలతో సతమతమయ్యేదని ఈరోజు తెలంగాణ 24 గంటల పాటు అన్ని రంగాలకు విద్యుత్ అందిస్తుందన్నారు. కేసీఆర్ దార్శనికతతో.. కృష్ణా, గోదావరి నుంచి నీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ జనాభా 3 కోట్లకు చేరినా 2050 వరకు సాగునీటి భద్రత కలిగిన నగరంగా తీర్చిదిద్దినట్టు కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కట్టిన భారీ ప్రాజెక్టుల నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం ప్రత్యేకంగా నీటిని కేటాయించినట్టు చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో అభివృద్ధిపై సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు చాలా మంది ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాదులో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా సాగుతోందన్నారు. 35 ప్రాజెక్టులను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పూర్తి చేశామని నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో మౌలిక వసతుల కల్పనపై మరింతగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే నగర ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ మరింతగా విస్తరించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు కేటీఆర్.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మళ్లీ ఈడీ దూకుడు

తీసుకోబోతందన్న ప్రచారం ఢిల్లీలో గుప్పుమంటోంది.

## గత వారం రోజులుగా కీలక వ్యక్తుల్ని ప్రశ్నిస్తున్న ఈడీ అధికారులు

గత వారం రోజులుగా ఈడీ అధికారులు ఢిల్లీ లిక్కర్ సాకంలో కీలక వ్యక్తుల్ని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్సీ కవిత వద్ద గతంలో ఆడిటర్ గా పని చేసిన బుచ్చిబాబును రెండు రోజుల పాటు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో మాగుంట శ్రీనివాసులరెడ్డి చెప్పిన సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి జరిగిన నగదు లావాదేవీల అంశంపైనా మరికొంత మందిని ప్రశ్నించినట్లుగా ఈడీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నేతకు ఢిల్లీలో అన్ని పనులు చక్క బెట్టే వ్యక్తిని కూడా ప్రశ్నించినట్లుగా చెబుతున్నారు. త్వరలో కొంత మందికి నోటీసులు జారీ చేయబోతున్నారని.. విచారణకు పిలవబోతున్నారని అంటున్నారు.

## గతంలో కవిత విచారణ తర్వాత నెమ్మదించిన దర్యాప్తు

గతంలో ఢిల్లీలో కవితను విచారణను పిలిచి.. ఆమెకు సంబంధించిన ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఈడీ వాటిని విశ్లేషించింది. వాటి నుంచి ఎలాంటి సమాచారం సేకరించారో స్పష్టత లేదు కానీ.. సీబీఐ కోర్టుకు సమర్పించిన వివిధ పత్రాల్లో ఎమ్మెల్సీ కవితపై నిర్దిష్టమైన ప్రయోజనం పొందారని.. ఢిల్లీ లిక్కర్ స్కాంతో వచ్చిన సొమ్ముతో ఆస్తులు కూడా కొన్నారని వెల్లడించారు. తర్వాత ఇక కవితను విచారణకు పిలవలేదు. సౌత్ లాబీలో కీలక నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డితో పాటు మాగుంట రాఘవరెడ్డి కూడా అప్రూవర్లుగా మారారు. ప్రస్తుతం వారు బెయిల్ మీద ఉన్నారు.

## ఇద్దరు ఈడీ అధికారుల్ని అరెస్ట్ చేసిన సీబీఐ

ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుల వద్ద నుంచి లంచాలు తీసుకున్నారని ముగ్గురు ఈడీ అధికారులను ఇటీవల సీబీఐ అరెస్టు చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలతో వారిని అరెస్టు చేశారు. ఈడీకి సంబంధించిన పవన్ కార్తికేయ అనే అసిస్టెంట్ డైరెక్టర్ రూ. 5 కోట్లు లంచం తీసుకుని కేసును నీరు గార్చరనే ఆరోపణలతో పవన్ తో పాటు అతని సిబ్బంది మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఈడీ ఉన్నతాధికారులే ఆయనపై సీబీఐకి కంప్లైంట్ ఇచ్చింది. ఈ వ్యవహారం తర్వాత ఈడీ దూకుడు పెంచడం సహజంగానే సంచలనంగా మారింది.

## రాజకీయంగా కీలక పరిణామాలు ఉంటాయా.?

ఢిల్లీ లిక్కర్ స్కాంకు రాజకీయ పరిణామాలకు గట్టి లింక్ ఉంది. ఎందుకంటే నిందితులంతా ముఖ్య రాజకీయ పార్టీలకు చెందిన వారే. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కుమార్తె వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మరో ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు, టీటీడీ బోర్డు మెంబర్ శరత్ చంద్రారెడ్డి వంటి వారు ఉన్నారు. ఇక ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను కూడా సీబీఐ ఓ సారి ప్రశ్నించింది. సిసోడియా జైల్లో ఉన్నారు. ఈ కేసును కొలిక్కి తెచ్చేందుకు ఈడీ దూకుడు చూపిస్తోందని అంటున్నారు. త్వరలో ఈ కేసు విషయంలో జరిగే పరిణామాలు రాజకీయంగానూ సంచలనం సృష్టించే అవకాశాలు ఉన్నాయి.

# జీ20 అధ్యక్ష హోదాలో భారత్‌కు భారీ విజయం

నేను ప్రకటిస్తున్నాను. అందుకు కృషి చేసిన నా అధికారులు, మంత్రులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను' అని మోదీ అన్నారు.ఉక్రెయిన్ సంఘర్షణ విషయంలో ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారం లేదా ఏ రాష్ట్ర రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవద్దు అని డ్రాఫ్ట్ డిక్లరేషన్ 3, 4వ పేరా పేర్కొంది. ప్రపంచంలో నమ్మకం కొరవడిందని, ఒకరికొకరు విశ్వాసం పెంచుకుని పాత సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనాలని ప్రపంచ దేశాధినేతలను ప్రధాని మోదీ కోరారు. 'ప్రపంచంలో ఎవరూ ఒంటరిగా ఉండకూడదని రష్యా నమ్ముతుంది.. రష్యాలో రెండు ముఖ్యమైన ఫోరమ్‌లు కూడా ప్రారంభం కాబోతున్నాయి' అని ఒక రష్యన్ జర్నలిస్ట్ అన్నారు. గతేడాది జీ20 సదస్సులో ఉక్రెయిన్ సంఘర్షణను సూచించే ఉమ్మడి ప్రకటనలో ఉపయోగించిన అంశాన్ని ఆమోదించడానికి రష్యా, చైనా రెండూ నిరాకరించాయి.జీ20 ఒక ఆర్థిక వేదికని, దీనిపై భౌగోళిక రాజకీయ సమస్యలను చర్చించరాదని చైనా పట్టుబట్టగా.. పరిస్థితి మారిందని రష్యా వాదించింది. ఉమ్మడి డిక్లరేషన్‌పై తీవ్ర విభేదాల మధ్య శిఖరాగ్ర సమావేశం ముగింపులో ఆవిష్కరించబోయే డిక్లరేషన్ విషయంలో ఉక్రెయిన్ వివాదాన్ని వివరించడానికి భారత్ జీ20 దేశాల మధ్య కొత్త పేరాను చేర్చిందని దౌత్య వర్గాలు తెలిపాయి. ఇక, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను బహిరంగంగా విమర్శించడం లేదా మాస్కో చర్యలను ఖండిస్తూ ఐరాసలో పెట్టిన తీర్మానాలపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. తక్షణమే యుద్ధాన్ని విరమించి, చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత నాయకత్వం నిరంతరం పిలుపునిచ్చింది. జీ20 అధ్యక్ష హోదా దేశం లోపల, వెలుపల ఐక్యతకు చిహ్నంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు.

# ఘనంగా ఓంకారేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీ ఓంకారేశ్వర శివాలయం,భక్త మార్కండేయ దేవాలయం ప్రథమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ,శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్, విఠల్, అనంత రాములు, ఆంజనేయులు, సాంబశివుడు, సుదర్శన్, నర్సింహ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అక్రమం

**అనంతపురం :** చంద్రబాబు అరెస్టు అక్రమమని, దుర్మార్గమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని పేర్కొన్నారు. తాను 16 నెలలు జైలులో ఉన్నాను, చంద్రబాబును 16 నిమిషాలైనా జైలులో పెట్టాలన్నదే జగన్ మోహన్ రెడ్డి జీవిత లక్ష్యమని బాలకృష్ణ మండిపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్టు చేశారని బాలయ్య బాబు ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్షతో చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. 19.12.2021 లో స్కిల్ డెవలప్‌మెంట్ లో అవినీతి జరిగిందంటూ ఎఫ్ఐఆర్ నమోదైందని, నిజంగా అవినీతి జరిగే ఉంటే ఇంత వరకు ఎందుకు ఛార్జ్ షీట్ దాఖలు చేయలేదని బాలకృష్ణ ప్రశ్నించారు. డిజైన్ టెక్ సంస్థ అకౌంట్లు ఫ్రీజ్ చేసి నిధులు స్తంభింపజేసినప్పుడు కోర్టు చివాట్లు పెట్టి ఆ డబ్బు నేరాని సంబంధించింది కాదనని ఆదేశాలిచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. 2.13 లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని, అలాంటి అద్భుతమైన పనిని కుంభకోణం అని ఎలాగంటారు అంటూ హైకోర్టు ప్రశ్నించింది అని గుర్తు చేశారు. ఎలాంటి అవినీతి జరగని పనిలో చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కుట్రనేనని అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. దీనిపై ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని సవాల్ చేశారు. చంద్రబాబును పోలీసులు శనివారం వేకువజామున అరెస్టు చేశారు. నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబును తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసులు అరెస్టు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల్లో ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రస్తుతం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం నంద్యాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళాశక్తి పథకాలను వివరించేందుకు మహిళలతో మాట్లాడారు. సాయంత్రానికి బహిరంగ సభలో ప్రసంగించారు. అనంతరం చంద్రబాబు స్థానికంగా ఉండే ఓ ఫంక్షన్ హాల్‌లో రెస్ట్ తీసుకుంటున్నారు. నంద్యాలలో చంద్రబాబు బస చేసిన ఉన్న ఫంక్షన్ హాల్‌కు చేరుకున్న పోలీసులు అరెస్టు చేస్తున్నట్టు నోటీసులు ఇచ్చారు. చంద్రబాబు అరెస్టు సందర్భంగా చాలా హైడ్రామా నడిచింది. శుక్రవారం సాయంత్రం నుంచే ఆయన్ని అరెస్టు చేస్తున్నారన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీన్ని టీడీపీ వర్గాలు, పోలీసులు ఖండించినప్పటికీ సైలెంట్‌గా పని కానిచ్చేశారు పోలీసులు.

# సూర్యుడు పుట్టక ముందే చంద్రుడు అరెస్టు

అంటున్నారు.మా నాయకుడు చంద్రబాబు ఎలాంటి తప్పు చెయ్యలేదని, జగన్ ప్రభుత్వాన్ని, ఆయన అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు పోలీసులను, ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని చంద్రబాబుతో పాటు టీడీపీ నాయకులను అరెస్టు చేశారని ఆ పార్టీ నాయకులు అరోపిస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న రాజకీయాలను ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తప్పు చేసి ఉంటే చట్టపరంగా శిక్షించాలని, అయితే ప్రజల్లో తిరుగుతున్న ఆయన శుక్రవారం రాత్రి నంద్యాలలో జరిగిన బహిరంగ సభకు హాజరు అయిన తరువాత హడావిడిగా ఆయన్ను శనివారం తెల్లవారు జామున అరెస్టు చెయ్యాల్సిన అవసరం ఏముందని, ఉదయం అందరి సమక్షంలో అరెస్టు చేసి ఉంటే ఎలాంటి సమస్యలు ఉండేవాడది కాదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో చంద్రబాబు నాయుడు

అరెస్టు కలకలం రేపింది. ప్రజలు సోమ్మను స్వాహా చేసిన మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా జైలుకు పోతారని వైసీపీ నాయుకులు గట్టిగా చెబుతున్నారు. స్కిల్ స్కామ్ కేసులో మళ్లి నిధులు పూర్తిగా చంద్రబాబు నాయుడికి అందాయని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే రెండు ఏళ్ల క్రితం నమోదు అయిన ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు నాయుడి పేరు ఇరికించి ఆయన్ను ఇబ్బంది పెట్టడానికి జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే చంద్రబాబు అరెస్టు తీరు టీడీపికి ప్లస్ పాయింట్ అవుతుందా ?, చంద్రబాబును అవినీతిపరుడు అని ఆరోపిస్తున్న వైసీపీకి ప్లస్ పాయింట్ అవుతందా అని వేచి చూడాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## నేను ఏ తప్పూ చేయలేదు: చంద్రబాబు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పందించారు. తాను ఏ తప్పూ చేయలేదని పేర్కొన్నారు. పోలీసులు అర్థరాత్రి వచ్చి భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. ఎందుకు అరెస్ట్ చేశారని అడిగానని, తానేం తప్పు చేశానని, ఆధారాలేవని ప్రశ్నించానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అరెస్టుపై ఏపీ గవర్నర్ అసంతృప్తి



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విస్మయం వ్యక్తం చేసినట్టు సమాచారం. తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడంపై గవర్నర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడానికి గవర్నర్ కార్యాలయాన్ని సీఐడీ అధికారులు సంప్రదించలేదని తెలుస్తోంది. అవినీతి నిరోధక చట్టం-2018 సవరణల ప్రకారం ప్రజాప్రతినిధులు, అంతకుముందు మంత్రులుగా పని చేసినవారు నిర్వహించిన శాఖల్లో అవినీతి జరిగినట్లుగా ప్రభుత్వం దృష్టికి వస్తే వాటిని క్రోడీకరించి గవర్నర్‌కు నివేదికను సమర్పించాలని, ఆ తర్వాత గవర్నర్ నుంచి అనుమతి తీసుకొని విచారణ చేపట్టాలని న్యాయ నిపుణులు అంటున్నారు.

# హరిహరవీరమల్లులో కీలక ఘట్టాలు

## - యుద్ధ విద్యల్లో శిక్షణ పొందిన పవన్




పవన్‌కల్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో మెగా సూర్య మూవీస్ పతాకంపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం కోసం పవన్ యుద్ధ విద్యల కోసం 'షావోలిన్ వారియర్ మంక్ అకాడమీ'లో పవన్ శిక్షణ తీసుకున్నారు. ఆయనకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్ హర్ష్ వర్మ కూడా ఈ చిత్రం సందడి చేయనున్నారు. ఈ విషయంపై తాజాగా ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ వల్లే నాకు నటనపై ఆసక్తి కలిగింది. పవన్‌తో కలిసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తాను.

సెట్‌లో ఎంతో ప్రశాంతంగా ఉండే ఆయన్ను చూసి ఆశ్చర్యపోయాను. చిన్న విషయాన్ని కూడా నిశితంగా ఆలోచిస్తారు. ప్రతి విషయంలోనూ స్పష్టత ఉంటుంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. క్షణాల్లో సీన్ మార్చినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. శిక్షణ ఇచ్చే సమయంలో నాకూ నటనపై ఆసక్తి ఉందని వెల్లడించాను. అంతే లుక్ టెస్ట్ చేయించారు. టెస్ట్ ఓకే అయింది. యాక్టింగ్ చేయాలనే కోరిక నాలో పుట్టడానికి కారణం ఆయనే. 'హరిహర వీరమల్లు' క్లైమాక్స్ ఇంకా చిత్రీకరించాల్సి ఉంది. ప్రస్తుతం దీనితోపాటు బాలీవుడ్ సినిమాల్లోనూ నటిస్తున్నాను' అని అన్నారు. టీవల జరిగిన ఓ కార్యక్రమంలో చిత్ర నిర్మాత ఎ.ఎంరత్నం సినిమా షూటింగ్ గురించి క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది చివరికి సినిమా పూర్తవుతుందని , వచ్చే ఎన్నికల కంటే ముందే చిత్రాన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ చిత్రంలో పవన్ సరసన నిధీ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు.

# గోపీచంద్,శ్రీనువైట్ల కాంబో

## క్లాప్ కొట్టిన దర్శకేంద్రుడు




మ్యాచో స్టార్ గోపిచంద్ హిట్టు చూసి చాలా ఏళ్లయింది. దాదాపుగా తొమ్మిదేళ్లుగా సరైన హిట్టు లేక సతమతమవుతున్నాడు. ఎన్నో ఆశలు పెట్టుకున్న రామబాణం అల్టా డిజాస్టర్‌గా నిలిచింది. తన కెరీర్‌లో రెండు బిగ్గెస్ట్ హిట్లిచ్చిన శ్రీవాస్ సైతం ఈ సారి గోపిను కాపాడలేకపోయాడు. దాంతో కొంత గ్యాప్ తీసుకుని గోపిచంద్ తన కొత్త సినిమాను ప్రారంభించాడు. అది కూడా ఐదేళ్లుగా మెగాఫోన్ పట్టిన శ్రీనువైట్లతో. ఒకప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్న వైట్ల ఇప్పుడు హిట్టు సినిమా తీయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. పిలిచి మరీ ఆఫర్ ఇచ్చిన రవితేజకు అమర్ అక్బర్ ఆంటోని రూపంలో డిజాస్టర్ సినిమా ఇచ్చాడు. ఆ తర్వాత ఇప్పటివరకు శ్రీనువైట్ల మరో సినిమా చేయలేదు. అయితే చాలా మంది ఈ దర్శకుడి సినిమాలను విపరీతంగా ఇష్టపడుతుంటారు. ఇప్పుడంటే టైమ్ బాలేక సరైన సినిమాలు పడట్లేదు కానీ.. దూకుడు వరకు ఆయన సినిమాలు జనాలకు ఓ ఎంటర్‌టైనమెంట్ ఫార్ములా. కేవలం పోస్టర్ పైన ఆయన పేరు కనిపిస్తే అప్పట్లో థియేటర్‌లకు పరిగెత్తిన జనాలు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అలాంటి డైరెక్టర్ ఇప్పుడు పతాళంలోకి పడిపోయాడు.

ఆ మధ్యన ఢీ సీక్వెల్ అంటూ ప్రకటించినా.. అది కార్య రూపం దాల్చలేదు. ఇక ఎట్టకేలకు మ్యాచో స్టార్‌ను ఒప్పించి ఓ ఫ్యామిలీ కథను చేయబోతున్నాడు.కేవి గుహన్, గోపి మోహన్ వంటి స్టార్ టెక్నిషియనలు ఈ సినిమాకు పని చేస్తున్నారు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది. ఈ వేడుకకు దర్శకేంద్రుడు రాఘవేంద్రరావుతో పాటు మైత్రీ నిర్మాత నవీన్ ఎర్నేని గెస్ట్‌లుగా వచ్చారు. ఈ సినిమాకు చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. వీలైనంత త్వరగా షూటింగ్ స్టార్ట్ చేసి వచ్చే ఏడాది ద్వితియార్థంలో సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## విరాట్ కర్ణ, శ్రీకాంత్ అడ్డాల, మిర్యాల రవీందర్ రెడ్డి, ద్వారకా క్రియేషన్స్ పెదకాపు-1 థియేట్రికల్ ట్రైలర్ సెప్టెంబర్ 11న విడుదల

యంగ్ ట్యాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు-1' విడుదల తేదీ సమీపిస్తోంది. 'అఖండ'తో బ్లాక్‌బస్టర్‌ను అందించిన ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఫస్ట్ సింగిల్ మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉండటంతో మ్యూజిక్ ప్రమోషన్‌లు చార్ట్‌బస్టర్ నోట్‌లో ప్రారంభమైయ్యాయి, టీజర్ మంచి అంచనాలను నెలకొల్పింది. ఇప్పుడు, మేకర్స్ ఈ చిత్రం ట్రైలర్ డేట్ కి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. ట్రైలర్ సెప్టెంబర్ 11న విడుదల కానుంది. అనౌన్స్ మెంట్ వీడియోలో సినిమాలోని కోర్ పాయింట్‌ను తెలియజేసేలా దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఓ వీడియోను విడుదల చేశారు.పెద కాపు-1 అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా అని టీజర్ ద్వారా తెలుస్తోంది. ట్రైలర్‌లో సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలు తెలియనున్నాయి.ఈ చిత్రానికి ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, మిక్కీ జె మేయర్ సంగీతం సమకూరుస్తున్నారు. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్న ఈ చిత్రానికి మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ఇండియన్ లీడింగ్ యాక్షన్ డైరెక్టర్ పీటర్ హెయిన్స్ ఫైట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. రాజు సుందరం కొరియోగ్రాఫర్.నటీనటులు: విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ, రావు రమేష్, నాగబాబు, తనికెళ్ల భరణి, బ్రిగడ సాగ, రాజీవ్ కనకాల, అనుసూయ, ఈశ్వరి రావు, నరేన్ తదితరులు.



# ఆదికేశ నుంచి సిత్తరాల సిత్రావతి పాట విడుదల




వైష్ణవ్ తేజ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఆదికేశవ' శ్రీలీల కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రంతో అపర్ణా దాస్, జోజు జార్జ్ తెలుగు చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవు తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి 'సిత్తరాల సిత్రావతి' అంటూ సాగే పాటను శనివారం చిత్ర బృందం విడుదల చేసింది. హీరోహీరోయిన్ల మధ్య సాగే మెలోడీ సాంగ్ ఇది. హీరో హీరోయిన్‌ను 'సిత్తరాల సిత్రావతి' అని పిలుస్తూ, ఆమె అందాన్ని పొగుడుతూ పాడే పాట ఇది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. రాహుల్ సిప్లిగంజ్, గాయని రమ్య బెహరా ఆలపించారు. పార్టీల్లో ఈ పాట మార్మోగనుందని చిత్ర బృందం చెబుతోంది. పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్‌గా, డడ్లీ, ఆర్థర్ ఎ. విల్సన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.

# ఆనంద్ దేవరకొండ చిత్రం గం గం గణెళిశా



దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి.. మిడిల్‌క్లాస్ మెలోడీస్, పుష్పకవిమానం సినిమాలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ఆనంద్ దేవరకొండ. ఇక ఈ ఏడాది బేబి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటిస్తోన్న కొత్త చిత్రం 'గం..గం..గణెళిశా' యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు.

ఇదిలా ఉండగా.. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను డిజిటల్‌గా సమంతా లాంఛ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌కు సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. కొంపల్లిలోని రాయచందాని మాల్ లో ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. దీనితో పాటు ఆనంద్ దేవరకొండ మాట్లాడిన ఒక వీడియోను వదిలారు. ఈ వీడియోలో ఆనంద్ మాట్లాడుతూ.. ఈ ఇయర్ బేబితో నాకు భారీ బ్లాక్ బస్టర్‌ను అందించారు. నా తదుపరి చిత్రం గం..గం..గణెళిశా. ఈ సినిమా ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్ కొంపల్లిలోని రాయచందాని మాల్‌లో జరుగుతుంది. నాతో పాటు మీరు వచ్చి ఈ ఈవెంట్‌ను సక్సెస్ చేయండంటూ చిన్న దేవరకొండ తెలిపాడు.



# శ్రీకాంత్ అడ్డాల.. పెదకాపు



సెన్సిబుల్ దర్శకుడిగా పేరున్న శ్రీకాంత్ అడ్డాల నారప్పతో మాస్ సినిమాలు డీల్ చేయడంలో కూడా దిట్ట అని నిరూపించుకున్నాడు. పేరుకు రీమేక్ సినిమానే అయినా.. ఒరిజినల్ సోల్ మిస్సవ్వకుండా శ్రీకాంత్ తన టేకింగ్‌తో కథను నడిపిన తీరుకు ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ దర్శకుడు ప్రముఖ నిర్మాత మిర్యాల రవిందర్ రెడ్డిని హీరోగా పెట్టి పెద కాపు అనే ఓ అవుట్ అండ్ అవుట్ రా, రస్టిక్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ నుంచి మొన్న రిలీజైన గ్లింప్స్ వరకు ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుతూనే వచ్చాయి. ఓ సామాన్యుడు సంతకం అంటూ మేకర్స్ సినిమాను ప్రమోట్ చేస్తూ జనాల్లో ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేస్తున్నారు. పెదకాపు సినిమాను ఈ మంత్ ఎండింగ్ 28న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే ప్రమోషన్‌ల వేటను కొనసాగిస్తున్నారు. ప్రమోషన్‌లలో భాగంగా తొలుత ట్రైలర్‌ను రిలీజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 11న రిలీజ్ చేస్తున్నట్లు శ్రీకాంత్ అడ్డాల ఓ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తూ ప్రకటించాడు. భగవంతుడే లోకమంతా నిండి ఉన్నప్పుడు, భగవంతుడే అంతా తానై ఉన్నప్పుడు.. ఇక ధర్మం ఏంటి? అధర్మం ఏంటి? పాపం ఏంటి? పుణ్యం ఏంటి?. మరి మనిషి అనుభవం మాట, సామాన్యుడికి తగిలే దెబ్బల మాట సంగతేంటి?. సామాన్యుడిగా మనిషి ఎప్పుడు దు:ఖం నుండి సుఖంలోకి చీకటి నుండి వెలుగులోకి రావాలనే అనుకుంటాడు. ఎదగాలని తపన పడతాడు. అప్పుడు అలా ఎదగాలి అనుకునేవాడికి, ఎదగనివ్వనోడికి.. తన దారిన తాను పోయేవాడికి, ఆ దారే మూసేసి తొక్కేయ్యాలనుకునే వాడికి మధ్య యుద్ధం తప్పదంటూ ఓ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు.చూస్తుంటే ఇదేదో కులాల ఆదిపత్యాలు, రాజకీయాలు, వర్గ పోరాటాల చుట్టూ ఈ కథ జరగనున్నట్లు తెలుస్తుంది. ఇంత వివాదాస్పద స్జబెక్ట్‌ను టచ్ చేస్తున్నాడంటే శ్రీకాంత్ అడ్డాల సాహసానికి మెచ్చు కోవాల్సిందే. గతంలోనూ ముకుందా సినిమాలో ఇలా రాజకీయ నేపథ్య కథను ఎంచుకున్నా.. దానిని చాలా సున్నితంగా, విమర్శలకు తావివ్వకుండా తెరకెక్కించాడు. కానీ పెదకాపు మాత్రం అలా అనిపించడం లేదు. టైటిల్, గ్లింప్సుల నుంచి విమర్శలకు దారి ఇచ్చేలా కనిపిస్తున్నాయి.

# జగిత్యాల నియోజకవర్గ బిజెపిలో వర్గపోరు

**- జగిత్యాల బీజేపీ నేతల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారింది**
**- గ్రూపు రాజకీయాలు ఆ పార్టీ క్యాడర్‌ను కలవర పెడుతున్నాయి**

**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** జగిత్యాల బీజేపీ నేతల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారింది. గ్రూపు రాజకీయాలు ఆ పార్టీ క్యాడర్ ను కలవర పెడుతున్నాయి. ఆధిపత్య పోరు, అంతర్గత కుమ్ములాటలు, వర్గ విభేదాలు ఆ పార్టీని అతలాకుతలం చేస్తున్నాయి. ఓ వైపు అధికార బీఆర్ఎస్ తో పాటు ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుండి జీవన్ రెడ్డి పోటీలో ఉండగా. జగిత్యాల నుంచి బరిలో ఉండే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ని బిఆర్ఎస్ అధిష్టానం ఖరారు చేసింది. ఆయా పార్టీలు గెలుపు కోసం వ్యూహాలు సైతం సిద్ధం చేసుకుంటున్నాయి. ఇటువంటి కష్టకాలం లో కలిసికట్టుగా పని చేయాల్సిన బిజెపి నాయకుల్లో సమన్వయ లోపం కారణంగా పార్టీ లో క్యాడర్ నాలుగు వర్గాలుగా చీలిపోయింది. జగిత్యాలలో ఒక్క టికెట్ కోసం ఐదుగురు పోటీపడుతుండడమే అందుకు కారణంగా చెప్పవచ్చు.అయితే జగిత్యాల బీజేపీలో గ్రూపు రాజకీయాలు కొత్తవి కాకపోయినా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు నాటినుంచి ఇంకాస్త ఎక్కువయ్యాయి. ఎంపీ అరవింద్, కిషన్ రెడ్డి వర్గాలుగా విడిపోయిన నాయకులు ఒకరు చేసే ప్రోగ్రామ్స్ కు మరొకరు దూరంగా ఉంటూ వస్తున్నారు. అభ్యర్థిని ప్రకటించక ముందే ఈ రేంజ్‌లో ఉన్న విభేధాలు రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది. పార్టీ హైకమాండ్ ఇన్వాల్వ్ అయి గ్రూపు రాజకీయాలను చక్కబెట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

### కిషన్ రెడ్డి వర్గంగా ముదిగంటి రవీందర్ రెడ్డి..

గతంలో జగిత్యాల నుంచి బరిలో ఉన్న ముదిగంటి రవీందర్ రెడ్డి ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ఉంటూ వస్తున్నారు. ఇంకో అవకాశం ఇస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ముదిగంటి రవీందర్ రెడ్డికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు పొసగడం లేదని ఆ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. దానికి తోడు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు తో కూడా రవీందర్ రెడ్డికి సఖ్యత లేదని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. ముదిగంటి రవీందర్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. దానికి తోడు సంఘ్ పరివార్ నుంచి వచ్చిన వ్యక్తి కావడంతో ఆయన టికెట్ పై కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు సమాచారం.

### ఎంపీ అరవింద్ వర్గం ఒకవైపు..

బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన భోగ శ్రావణి, శైలేందర్ రెడ్డి, పడాల తిరుపతి తో పాటు రైతు నాయకుడిగా గుర్తింపు పొందిన పన్నాల తిరుపతిరెడ్డి జగిత్యాల టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. అయితే వీరంతా ఎంపీ అరవింద్ కు దగ్గరగా ఉండడంతోపాటు పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలకు హాజరవుతూ వస్తున్నారు. అంతే కాకుండా ప్రచారాన్ని తలపించేలా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే ఈ నాయకులకు రవీందర్ రెడ్డికి మధ్య ఎటువంటి విభేదాలు లేకపోయినా ఎంపీ అరవింద్ వర్గం అనే భావనతోనే కొంత పొలిటికల్ గ్యాప్ వచ్చిందనే వాదనలు లేకపోలేదు. పార్టీ కార్యక్రమాలను సైతం ఒకే వేదికపై నిర్వహించలేనటు వంటి పరిస్థితి జగిత్యాల బీజేపీ లో నెలకొన్నది. ఎన్నికలు సమీపిస్తుండడం తో పార్టీ హైకమాండ్ వీరి మధ్య ఉన్న గ్యాప్ ఎలా భర్తీ చేస్తుందో అనేది ఆసక్తిగా మారింది.




### అయోమయంలో

#### బిజెపి కార్యకర్తలు నాయకులు..

పార్టీ రాష్ట్ర శాఖ ఏ పిలుపునిచ్చి నా జగిత్యాలలో మాత్రం ఆయా కార్యక్రమాలు ఎవరికి వారే విడి విడిగా చేస్తూ వస్తున్నారు. అయితే ఏదో ఒకసారి కాదు ప్రతీసారి ఇదే తంతు కొనసాగుతుండడం ఆ పార్టీ క్యాడర్ ను కలవర పెడుతున్న అంశం. ఇందులో ఒక వర్గం నాయకులు కనీసం ఆ పార్టీ అధ్యక్షుడికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే లీడర్ల మధ్య ఉన్న గ్యాప్ కారణంగా కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. టికెట్ ఎవరికి వస్తుంది? అసలు ఎవరి వైపు నిలబడాలి అనేది అర్థం కాక సతమతమవుతున్నారు. అయితే గ్రూపులుగా విడిపోయినప్పటికీ అందరు ప్రజల్లోనే ఉండడమనేది కొంతవరకు పార్టీకి కలిసి వచ్చే అంశమే అయినా టికెట్ దక్కించుకున్న వారికి మిగిలిన వారు సపోర్ట్ చేస్తారా లేదా అనే ప్రశ్న కార్యకర్తలను కలవరపెడుతోంది.

## తెలీదు.. గుర్తులేదు.. మరిచిపోయా

### - సీఐడీ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలివే



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న స్కిల్ డెవలప్మెంట్ స్కాంకు సంబంధించి ఇవాళ మాజీ సీఎం చంద్రబాబును నంద్యాలలో అరెస్టు చేసిన సీఐడీ అధికారులు సాయంత్రానికి తాడేపల్లి సిట్ కార్యాలయానికి తెచ్చారు. అక్కడ కాసేపు విశ్రాంతి తర్వాత ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. స్కిల్ స్కాంకు సంబంధించి అధికారులు చంద్రబాబు పాత్రపై ఆయనకు పలు ప్రశ్నలు సంధించారు. దీనికి ఆయన దాదాపు ఒకే రకమైన సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.స్కిల్ డెవలప్మెంట్ స్కాంకు సంబంధించి అప్పట్లో ఏం జరిగిందన్న దానిపై టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇవాళ సిట్ కార్యాలయంలో సీఐడీ అధికారులు 20 ప్రశ్నలు సంధించారు. అప్పట్లో అధికారులు రాసిన నోట్ ఫైల్స్ ను కూడా చంద్రబాబుకు సీఐడీ అధికారులు చూపించారు. దీనిపై ఆయన వివరణ ఏంటని అడిగారు. దీనికి చంద్రబాబు తెలీదు, నాకు గుర్తులేదు అనే సమాధానాలే ఇస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా చంద్రబాబు మాజీ పీఎస్ పెండ్యాల శ్రీనివాస్, షెల్ కంపెనీల ప్రతినిధుల మధ్య వాట్సాప్ చాట్ ను కూడా సీఐడీ అధికారులు ఆయనకు చూపించారు. చాటింగ్ గురించి ప్రశ్నించగా చంద్రబాబు తెలీదన్నారు. ఓ దశలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మధ్యమధ్యలో సీఐడీ అధికారులు అనుబంధ ప్రశ్నలు సంధించడంతో చంద్రబాబు కాస్త కూల్ అయ్యారని సమాచారం. అయితే స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమాలు, హవాలా లావాదేవీలపై అధికారులు వివరించిన సమయంలో ఆయన ముఖ కవళికలు మారిపోయినట్లు సీఐడీ వర్గాలు చెప్తున్నాయి. మొత్తంగా చూస్తే చంద్రబాబు సీఐడీ అధికారుల విచారణకు సహకరించడం లేదని తెలుస్తోంది. అధికారులు అడిగిన ఏ ప్రశ్నకు కూడా ఆయన సరైన సమాధానం చెప్పడం లేదు. దీంతో కాసేపట్లో ఏసీబీ కోర్టులో హాజరు పర్చాక సీఐడీ చంద్రబాబు రిమాండ్ తర్వాత కస్టడీ కూడా కోరవచ్చని తెలుస్తోంది. విచారణకు చంద్రబాబు సహకరించని అంశాన్ని కూడా కోర్టుకు వివరించే అవకాశం ఉన్నట్లు సీఐడీ వర్గాలు అనధికారికంగా వెల్లడించాయి.

# బోయిన్ పల్లి మార్కెట్ "ఏత్రీ"లో తీన్మార్ "త్రీ" ఎవరు.?

**- ఏ"త్రీ"పైకప్పు కురుస్తుంది,**
**- మరమత్తులు పేరుతో మూడు లక్షలు వసూలు చేసింది ఎవరు.?**
**- మూడులో, రెండు సియస్టీ ఇంచార్జ్ ఆఫీస్ వెనుక పంప కాలు**

మార్కెట్లో రైతుకు, కమీషన్ ఏజెంట్కి సమన్వయం కర్తగా ఉండాల్సిన కమిటీ. పాలకమండలిలో "14" మంది, మార్కెట్లో "11"మంది లాభింగ్. సమావేశాల్లో సైతం సభ్యులు నోటీసులు,షోకాజ్లతో బెదిరిం పులు. కమిటీ చైర్ పర్సన్, కార్యదర్శి సైలెంట్,నో కలెక్షన్స్, ఓన్లీ సేవ. 1966, వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని సమాధి చేస్తుంది ఎవరు ? తెరవెనుక బెదిరింపులు, ఆపై వసూల్. కమిటీ నోటీసులు వరకేనా, షాపు సీజ్ చేసే అధికారం ఉందా ? సెక్రటరీ నివేదిక ఉన్నత అధికారులా చర్యలు ఇది చట్టం.




**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో భయం గుప్పిట్లో కమీషన్ ఏజెంట్లు. ఎప్పుడు ఏ పిడుగు పడుతుందో అంటూ జంకుతున్నారు.ప్రకృతి కి ఎదురితడం కష్టం, మనిషి వికృతి చేష్టలకు వణికి మునిగి పోతున్న బతుకులు బోయిన్ప ల్లి మార్కెట్ కమిషన్ ఏజెంట్ల బాధలు వర్ణనాతీతం.అసలు పాలకమండలి విధి విధానాలు ఏమిటి ? కనీసం అవగాహన ఉందా కమిటీకి ? పాలకుల అత్యుత్సాహంతో కమిటీ లో ఇష్టానుసారంగా అవకాశాలు కల్పించడమే అన్ని సమస్యల కు కారణం.కనీసం రైతు వేదికలపై ఎవరు ఉండాలి అనే విషయాన్ని మరిచి వ్యవహరిం చడం ఇది నిజంగా దురదృష్టక రం అని మార్కెట్ వర్గాలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తు తం బోయిన్పల్లి మార్కెట్ పాలకమండలిలో రైతు పట్ల, అదేవిధంగా మార్కెట్కి వచ్చిన సరుకు, కమిషన్ ఏజెంట్లు పై ఇసుకంత అవగాహన లేకపో వడం సమాజం సిగ్గు పడాల్సిన విధంగా ఉంది కమిటీ.అసలు కమిటీలో అవకాశం కల్పించా ల్సింది వీరికి: రైతులు ముగ్గురు, కమిషన్ ఏజెంట్లు ముగ్గురు, వ్యవసాయ భూమి కల్గిఉండి, సేద్యం పై అవగాహ న ఉన్న మరో ముగ్గురు, అలాగే వ్యవసాయ చట్టం తెలిసిన మరో ఇద్దరు, ఇలా కమిటీ సభ్యుల్లో కనీసం వ్యవసాయ, రైతు సాధక బాధకాలుతెలిసిన ప్పుడే నిజమైన అర్హత పొంది న వారౌతారు.కానీ బోయిన్పల్లి మార్కెట్లో మాత్రం ఒకరికి చట్టం పై పూర్తి అవగాహన ఉంటుంది కానీ సేవలు శూన్యం.మరొకరికి నిజమైన ఇబ్బందులు ప్రతి రోజూ కళ్లముందు మెదులు తున్న సమావేశంలో మాట్లాడే అవకాశం కల్పించరు.కమిటిలో పదకొండు మంది ఏకమైన్నారు. మార్కెట్లో జరుగుతున్న వ్యాపా రంలో లొసుగులు చూసి నోటి సుల పేరుతో నాటకాలు ఆడు తూ అందినకాడికి దోచుకుంటు న్నారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ యార్డు లో గత ఐదు నెలలక్రితం సగటు కమిష న్ ఏజెంట్ తన దుకాణం పైపె చ్చులు ఊడిపడిపోతున్నాయి. అందుకు కమిటీని,ఉన్నత శ్రేణి అధికారిని కలిసి తన ఆవేదన ను వ్యక్తం చేశారు.చిన్న చిన్న మరమత్తులు అయితే ఓకేఅన్న కమిటీ, వ్యవసాయ చట్టం ప్రకారం మరమత్తులు ఓకే గానీ నూతన నిర్మాణాలు చేపట్టకూ డదని తెలిసినా, షాపుయజ మాని మాత్రం ఉన్న పై కప్పు తీసి కొత్త స్లాబ్ వేయడంతో, కమిటీ లో కొందరు రంగప్రవేశం చేసి అనధికారికంగా మూడు లక్షల రూపాయలు వసూలు చేసిందిఎవరు ? మూడులో ఒకటి సాక్షాతూ బిఆరెఎస్ సినియర్ నాయకులు సియస్టీ ఇంచార్జ్,ఆయన కార్యాలయం వెనుక అక్షరాలా లక్ష రూపాయలు ఐదుగురు సభ్యులు పంప కాలు చేసుకున్నారంటే వీరి వసూలు ఏ స్థాయిలో కలెక్షన్లు అవుతున్నాయో,కమిటీ లీలలు కని పెట్టలేమనుకున్నారో మో ?'ముఖ్యంగా ఈ కమిటీలో చైర్ పర్సన్, ఇద్దరు సభ్యులు తప్ప మిగితావాళ్ళు ఈపాపం లో భాగస్వామ్యులే" . ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈసంఘటన పై ఉన్నత అధికారు లు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.ఇక్కడ గమనిం చాల్సిన విషయం మరొకటి ఉంది,అది ఏమిటంటే అసలు లైసెన్స్ ఓల్డర్ మరణించడం, వారసులు వ్యాపారం చేయకపోవడం వ్యవసాయ శాఖ కి తిరిగి అప్పజెప్పక విక్రయిం చడం,అది ఓవ్యక్తి కొనుగోలు చేయడం , అతను గత పదేళ్లు గా క్రయవిక్రయాలు నిర్వహిం చడం మార్కెట్ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం ,ఆసదరు కమీషన్ ఏజెంట్ నిర్మాణం చేసుకోవడంలో ఎన్ని లోపాలు ఉన్నాయంటే మార్కెట్ చట్టాన్ని సమాధి చేసి స్లాబ్ వేయడం, రైతు తెచ్చిన సరుకును నిల్వ చేసే చోటులో భారీ ఇనుప చువ్వలతో కూడి న నిర్మాణం చేయడం దేనికి సాంకేతికమో అర్థం కాని స్థితి లో ఉంది ఆ షాపు పరిస్థితి. అసలు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ లో విజిలెన్స్ విభాగం నిద్రావస్థలో ఉందనడానికి ఇ లాంటి సంఘటనలే ఓ నిదర్శ నం.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో ఇంత పెద్ద అవినీతి భాగవతంజరుగు తుంటే ఉన్నత అధికారులు, విజిలెన్స్ అధికారులు కుంభ కర్ణుడు నిద్రలో ఉన్నట్లు అర్థ మవుతోంది.ఇలాంటి కమిటీల వల్ల రైతుల్లో, కమిషన్ ఏజెం ట్లల్లో తెలియని అలజడి మొద లయ్యింది.రాబోయే రోజుల్లో మరిన్ని సమస్యలతో బోయి న్పల్లి మార్కెట్ తెరపై కి రాబోతుంది అని చెప్పడానికి ఏలాంటి సందేహమూ లేదు.

# కనీస అవగాహన లేని జిహెచ్ఎంసి అధికారులు

**- జనప్రియ వాసులపై మున్సిపల్ అధికారులకు కక్ష ఎందుకు**
**- ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం చేసిన ఎందుకు ఇప్పుడు తొలగిస్తా అంటున్నారు**
**- గేటెడ్ కమ్యూనిటీ అంటున్నారు దానికి అర్థం తెలుసా**
**- మేము టాక్స్ కట్టట్లేదా.? అధికారులకు అవగాహన లేదా ఎమ్మెల్యేకు అవగాహన లేదా**
**- ఇంజనీరింగ్ అధికారులు కమిషన్ కోసం ఏర్పాటు చేసి ఇప్పుడు తీసేస్తారా.?**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతపూర్ డివిజన్ చర్చి కాలనీ లోని జనప్రియ అపార్ట్మెంట్లో గత నెలలో 18 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ ను జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, రామంతపూ ర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, ఈ ఈ నాగేందర్, డిఇ నాగమణి తదితరులు పాల్గొని ఓపెన్ జిమ్ ను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ పరికరాలను పరిశీలించిన ప్రజాప్రతినిధులు చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ వేయడం పరిశీలించి జనప్రియ మేనేజ్మెంట్ కమిటీని అభినందించారు. వారం గడప ముందే తిరిగి అదే జిహెచ్ఎంసి అధికారులు అక్కడ ఏర్పాటుచేసిన జిమ్ పరికరాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాటు చేసేటప్పుడు గేటెడ్ కమిటీ అని అధికారులకు తెలియదా అని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నాడు ఎందుకు పెట్టారు నేడు ఎందుకు తీసేస్తున్నారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏర్పాటు చేసే ముందు గేటెడ్ కమిటీ గుర్తుకు రాలేదా అని ప్రారంభోత్సవం చేసిన తర్వాత ఇప్పుడు గేటెడ్ కమిటీ అని గుర్తుకు వచ్చిందా అని కాలనీ వాసులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అట్టహాసంగా ప్రారంభించి గుట్టు చప్పుడు కాకుండా తీసుకుపోతాం అనడంలో అంతర్యం ఏమిటోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓపెన్ జిమ్ ప్రారంభించే ముందు గేటెడ్ కమ్యూనిటీ అని తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. జనప్రియలో ఖాళీ స్థలం ఉందని ఇక్కడ ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని ప్రణాళిక రూపొందించిన జిహెచ ఎంసి అధికారులు చాలా వేగంగా పనులను ప్రారంభించి జిహెచ్ఎంసి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించినప్పుడు తెలియదా చుట్టుపక్కల ఎక్కడ కూడా ఖాళీ



స్థలం లేకపోవడంతో జనప్రియ అపార్ట్మెంట్లో ఏర్పాటు చేసినట్టు ఈ ఈ నాగేందర్, డిఇ నాగమణి తెలిపారు. వారం కింద హడావిడి చేసిన అధికారులు గుట్టుచప్పుడు కాకుండా పరికరాలను తీసుకెళ్ళేందుకు సిద్ధమయ్యారు. దీంతో జనప్రియ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాధనం దుర్వినియోగం చేయడంలో జిహెచ్ఎంసి అధికారులకు అందవేసిన చేయి అని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఏర్పాటు చేసిన జిమ్ నీ తొలగించకుండా ప్రజాప్రతినిధులు జిహెచ్ఎంసి అధికారులు చొరవ తీసుకోవాలని జనప్రియ వాసులు కోరుతున్నారు. లేదంటే జిమ్ పరికరాలను తొలగిస్తామంటే ఊరుకునేది లేదని అందరం కలిసి ఆందోళన చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో